


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

గంజాయి వద్దు బ్రో.. పేరుతో తెలుగుదేశం పార్టీ క్యాంపెయిన్ ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ లో పెరిగిపోతున్న గంజాయి కల్చర్ యువత భవిష్యత్ ను నాశనం చేస్తోంది. దీనిపై ప్రజలను చైతన్యవంతులను చేయాలి. ఈ మాదకద్రవ్యాలు పూర్తిగా అంతమయ్యే వరకు అందరూ సమిష్టిగా పోరాడాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# టిడిపితోనే రాష్ట్రంలో శాంతిస్థాపన

**వివిధ ప్రాంతాల్లో పెట్రేగి పోతున్న రౌడీ మూకలు**

**హైదరాబాద్‌లో మత కలహాలను సైతం సమర్థంగా అణచిన టిడిపి**

**అన్ని వర్గాలలో పెరుగుతున్న అసహనం**

**బాదుడే బాదుడుతో దుర్భరమైన సామాన్యుని జీవితం**

రాష్ట్రంలో అన్నివర్గాల లో అసహనం పెరిగిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు, కార్యకర్తలు సైకో మనస్తత్వంతో సాగిస్తున్న అరాచకాలు సామాన్య ప్రజానీకంలో ఆందోళన కలిగిస్తున్నాయి. వివిధ ప్రాంతాలలో రౌడీ మూకలు పేట్రేగిపోతున్నాయి. గంజాయి, మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి వారు చేస్తున్న ఆగడాలు ఇటీవలి కాలంలో వెలుగు చూస్తున్నాయి. దీనిని కేవలం శాంతిభద్రతల సమస్యగానే పరిగణించటానికి వీల్లేదు.



దాని మూలాల ను కనుగొని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఎక్కువ సందర్భాలలో ఈరకమైన ఆగడాలకు పాల్పడే వారు అధికార పార్టీకి చెందిన వారే వుండటంతో పోలీసు యంత్రాంగం సైతం నిస్సహాయంగా వుండి పోవలసి వస్తోంది. ఈ స్థితిలో సామాన్య ప్రజానీకంలో ఆలోచన మొదలైంది. రాష్ట్రంలో తిరిగి శాంతియుత వాతావరణం నెలకొనాలి అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావలసిన అవసరముందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. టిడిపి అహయాంలో రౌడీ మూకల ఆగడాలను సమర్థంగా అరికట్టే విధంగా పోలీసు యంత్రాంగమూ వ్యవహరించింది. అంతేగాక హైదరాబాద్ మహానగరంలో గతంలో మతకలహాలు చోటుచేసుకుని, ఆ ఘర్షణల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు తరచూ చోటుచేసుకునేవి. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని సమర్థంగా నియంత్రించ గలిగారు. అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించే వారు. ఫలితంగా అరాచక శక్తులకు కొమ్ము కాసేందుక అధికారంలో వున్న 2లో



# పోలవరం పూర్తి చేసేది చంద్రబాబే!

- నారా లోకేష్ వెల్లడి

- గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తెస్తాం
- రైతన్న ముఖంలో ఆనందం చూడటమే టిడిపి లక్ష్యం
- టెక్నాలజీ అనుసంధానంతో వ్యవసాయం లాభసాటి చేస్తాం
- ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నన్ను నిలదీయండి

పోలవరాన్ని 72శాతం పూర్తిచేసింది చంద్రబాబే... మిగిలింది కూడా పూర్తిచేసి రిబ్బన్ కట్ చేసేది కూడా చంద్రబాబు. పోలవరం పూర్తిచేస్తానని చెప్పి జగన్ నాలుగుడేట్లు ఇచ్చాడు. ఇంతవరకు ఒక్క అడుగు ముందుకు కదల్లేదు... జగన్ పని అయిపోయింది. వచ్చేది మనప్రభుత్వమే... గ్రావిటీద్వారా విశాఖకు, రాయలసీమకు నీళ్లిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురంజిల్లా, శింగనమల నియోజకవర్గం, జంబులదిన్నె కొట్టాల యువగళం క్యాంప్ సైట్ లో "రైతన్నతో లోకేష్" కార్యక్రమంలో లోకేష్ వ్యవసాయరంగంపై తెలుగుదేశం పార్టీ విధివిధానాలను స్పష్టంగా అన్నదాతల ముందుంచారు. జంబులదిన్నెలో చుట్టూ కొండలు, పంటపొలాల నడుమ కల్మషంలేని అన్నదాతలతో ఆహ్లాదకర వాతావరణంలో హలో లోకేష్ కార్యక్రమం కొనసాగింది. హంద్రీనీవా II,IIIలో



అబద్ధాలు మీరు ఎంత బాగా ఆడతారో!



**రైతులను నట్టేటా ముంచిన జగన్: యనమల**

10



**రూ.14 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపిన జగన్: పట్టాభి**

10

# ఇంటిపై పసుపు జెండా.. ఇంటి ముందు జగన్ దిష్టిబొమ్మ

- మాజీ మంత్రి కన్నా ధ్వజం -



ప్రతి ఇంటిపై ఎగేరేది పసుపు జెండా. ఇంటిముందు ఉండేది జగనన్న దిష్టిబొమ్మ అని మాజీ మంత్రి తెలుగుదేశంపార్టీ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు ఈ రాష్ట్రానికి దరిద్రం శకుని అన్న జగనన్నని చాటి చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏమి అభివృద్ధి సాధించామని నీ బొమ్మను మా ఇంటి ముందు పెట్టుకోవాలని ప్రశ్నించాలి. ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా వెళ్ళండి. ఇంటింటికీ వెళ్ళండి. మనం చేసిన మంచి చెప్పండి. మందు రేట్లు నాలుగు రెట్లు పెంచి. అన్నీ మన బ్రాండ్స్ అమ్ముతున్నందుకు నీ ఫోటో మా ఇంటి ముందు పెట్టాలని అడగండి. ఆర్టీసీ రేట్లు, కరెంట్ రేట్లు ఏడు సార్లు పెంచాము. మళ్ళీ అధికారంలోకి వస్తే పెంచుతాము అని మీ ఫోటో పెట్టమంటావా? దేశంలో అందరికంటే మన దగ్గరే పెట్రోలు రేట్లు ఎక్కువ అని చెప్పండి. ఆస్తిపన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచినందుకా? రోడ్లు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వేసే ప్రసక్తే లేదని చెబుతున్నందుకా? చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వం చెత్త ముఖ్యమంత్రి మాకెందుకని గట్టిగా ప్రశ్నించండి. అమరావతి రైతులను IIIలో

చైతన్యరథం























# పోలవరం పూర్తి చేసేది చంద్రబాబే!

(మొదటిపేజి తరువాయి)

మిగిలిన 10శాతం పనులు పూర్తిచేస్తాం, పోలవరం మిగులుజలాలను అందించి రాయలసీమ రైతులకు సాగునీరే గాకుండా ఇంటింటికీ తాగునీరు అందించే బాధ్యత తెలుగుదేశం పార్టీదేనని స్పష్టంచేశారు. టిడిపి అధికారంలోకి రాగానే రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తామని చెప్పారు. టెక్నాలజీ అనుసంధానంతో వ్యవసాయాన్ని లాభసాటి చేస్తామని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చి రైతుల మోములో ఆనందం చూసినపుడే తన పాదయాత్ర విజయవంతమైనట్లుగా భావిస్తానని ఆయన పేర్కొన్నారు. అంతిమంగా రైతన్న ముఖంలో ఆనందం చూడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ చింతపల్లి రామ్ ప్రసాద్ హోస్ట్‌గా వ్యవహరించారు.

**ప్రశ్న: మీకు రైతన్నతో లోకేష్ నిర్వహించాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటి?**

**లోకేష్:** 2014-2019 మధ్య చంద్రబాబు పాలనలో వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఇరిగేషన్, ఇన్ పుట్ సబ్సిడీ పథకాలు ముందుతీసుకెళ్లారు. రూ.50వేలు రుణాన్ని ఒకే ఒక్క సంతకంతో రైతులకు రద్దు చేశారు. యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తిచేశారు. రాయలసీమకు రూ.11,000కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చుచేశారు. అనంతపురం అరటి పండు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందడం చంద్రబాబు చేసిన కృషి ఫలితమే. చంద్రబాబు పాలనకు ముందు కేజీకి రూ.6 వచ్చే అరటి పండుకు నేడు రూ.32వస్తోంది. దీనికి కారణం చంద్రబాబు. రాయలసీమ రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారు. టీడీపీ పాలనలో రైతులపై తలసరి అప్పు రూ.70వేలు ఉంటే నేడు వైసీపీ పాలనలో అది రూ.2.50లక్షలకు చేరింది. రైతుల ఆత్మహత్యల్లో దేశంలో 3వస్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వస్థానానికి ఏపీ జగన్ రెడ్డి పాలనలో వెళ్లింది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే రైతులు ఏం కావాలని కోరుకుంటున్నారో తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే "రైతన్నతో లోకేష్" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. రైతుల సమస్యలతో పాటు రైతులు వ్యవసాయంలో అనుసరిస్తున్న విధానాలు, వాటిలో లాభసాటి విధానాలను కూడా తెలుసుకోవాలని కార్యక్రమాన్ని తీసుకున్నాం. మంచి నిర్ణయాలను రాష్ట్రమంతా అమలు చేసి వ్యవసాయ రంగాన్ని కాపాడాలనేదే నా ఉద్దేశం. రైతన్న ఆనందంగా ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మే వ్యక్తిని నేను. రాష్ట్రంలో 70శాతం ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వారికి అండగా నిలవడం నా బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను.

**ప్రశ్న:** ఇప్పటికి మీరు 800కిలోమీటర్లు పాదయాత్ర పూర్తిచేశారు. ఈ ప్రయాణంలో రైతులను కలిసి అనేక విషయాలు మీరు తెలుసుకున్నారు. వాటిలో మీ మనసును హత్తుకున్న విషయం ఏదైనా ఉందా?

**లోకేష్:** నా పాదయాత్రలో ఓ రైతును కలిసినపుడు అడిగాను. ఆ రైతు స్పందిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.12.5లక్షల అప్పులు చేయాల్సి వచ్చింది. ఎరువులు, పురుగుమందులు, పెట్టుబడులు పెరగడంవల్లే అప్పులపాలయ్యానన్నాడు. ఆరునెలల క్రితం ఆయన భార్య కూడా క్యాన్సర్ తో మరణించింది. ఆ బాధ ఒకవైపు, అప్పుల బాధ మరోవైపుతో సతమతమవుతూ  మళ్లీ వైసీపీ ప్రభుత్వమే వస్తే ఆత్మహత్యే శరణ్యమని చెప్పిన మాటలు నన్ను తీవ్రంగా కలచివేశాయి.

**ప్రశ్న:** నందమూరి తారకరామారావు వేషధారణలో ఓ సంపూర్ణ రైతు కనిపించారు. మీకు అలా ఉండాలని ఎప్పుడైనా అనిపించిందా? ఆ వస్త్రధారణ మీరు అవలంభిస్తారా?

**లోకేష్:**రైతులకు సంపూర్ణ న్యాయం చేసిన నాడు నేను ఖచ్చితంగా రైతన్న వస్త్రధారణ చేస్తాను. అప్పుడే నాకు పూర్తిగా సంతృప్తి కలుగుతుంది.

**ప్రశ్న:** అకాల వర్షాలు, వరదలు, ప్రకృతి విపత్తుల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. అటువంటి వారిని మీరు అధికారంలోకి వస్తే ఎలా ఆదుకుంటారు?

లోకేష్:ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పంటనష్టం ఖర్చులను చంద్రబాబు గతంలో రైతులకు ఇచ్చి ఆదుకున్నారు. వైసీపీ పాలనలో పంట బీమాలను జగన్మోహన్ రెడ్డి పూర్తిగా రద్దు చేశాడు. అన్నమయ్య జిల్లాలో భారీ వరదలు వచ్చి పంటలు నాశనమైతే కనీసం స్థానిక ఎమ్మెల్యేలు కూడా వెళ్లి రైతులను పరామర్శించలేదు. వారికి పంటనష్ట పరిహారాన్ని అందించలేదు. జగన్ పాలనలో 9 తుపాన్లు వచ్చాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులకు మాత్రం పరిహారం అరకొర అందాయి. రైతు భరోసా కేంద్రాలు రైతులను ఉద్ధరిస్తాయని చెబుతున్నారు..కానీ అవి ఎప్పుడు చూసినా మూతబడే ఉంటున్నాయి. కానీ ప్రభుత్వ మద్యం దుకాణాలు మాత్రం ఎప్పుడూ తెరిచే ఉంటున్నాయి. హుద్ హుద్ తుఫాను వచ్చిన సమయంలో చంద్రబాబు రైతులను అన్ని విధాలా ఆదుకున్నారు. రాయలసీమలో నీటి ట్యాంకర్ల ద్వారా నీరు అందించి వ్యవసాయానికి సహకరించిన చరిత్ర ఉంది. మేం మళ్లీ అధికారంలోకి వచ్చాక గతంలో రైతులను ఎలా ఆదుకున్నామో అదే విధంగా ఆదుకుంటాం.

**ప్రశ్న:** మీరే సొంతంగా వ్యవసాయం చేసి, ఇందులో ఉన్న కష్టసుఖాలు తెలుసుకోవాలనే కోరిక ఏమైనా ఉందా?

**లోకేష్:** రైతులు ఎదుర్కొనే ఇబ్బందులు నేను తట్టుకోలేను. రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న తర్వాత రైతుల పట్ల ప్రేమ మరింత పెరిగింది. వారికి జరుగుతున్న అన్యాయాన్ని నిలదీసి, అధికారంలోకి వచ్చాక రైతన్నలకు వెన్నుముకలా నిలబడాలని బలంగా నిర్ణయం తీసుకున్నాను.

**ప్రశ్న:** మీరు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటారా? నిలబెట్టుకోలేకపోతే వాటిని భవిష్యత్తులో మేం నిలదీయవచ్చా?

**లోకేష్:** రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి చంద్రబాబు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. వారిని ఎలా ఆదుకోవాలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నారు. సీఎం అయిన వెంటనే త్వరితగతిన రైతుల సమస్యల్ని పరిష్కరిస్తారనే విషయాన్ని రాసిపెట్టుకోండి. నేను ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే నన్ను నిలదీయవచ్చు. అదేవిధంగా హామీలను నెరవేరిస్తే మీరే నన్ను అభినందించండి.

**ప్రశ్న:** ఈ క్రాప్ విధానం వల్ల చాలామంది రైతులు నష్టపోతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు?

**లోకేష్:** నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఆదుకోకపోవడం వల్లే రైతుల ఆత్మహత్యలు జగన్ పాలనలో పెరిగిపోయాయి. రైతులు నష్టపోయే పథకాలతో సంబంధం లేకుండా రైతులను గతంలో ఏ విధంగా ఆదుకున్నామో ఆ విధానాలను పునరుద్ధరిస్తాం. రైతుల అప్పులభారాన్ని కూడా తగ్గిస్తాం.

**ప్రశ్న:** మీరు రైతు కాదు. వ్యవసాయం తెలియదు. రైతుల సమస్యల్ని ఎలా పరిష్కరిస్తారు?

**లోకేష్:** నా పాదయాత్రలో రైతులు పడుతున్న ఇబ్బందులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నా. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా రైతుల సమస్యలపై అనేక కార్యక్రమాలు చేసి రైతులను ఆదుకున్నాం. రైతులకు లాభాలు వచ్చే విధానాలను

IIIలో

చైతన్యరథం

# పోలవరం పూర్తి చేసేది చంద్రబాబే!

(II తరువాయి)

అమలు చేసి రైతులను ఆత్మహత్యల బారి నుండి బయటకి తెచ్చి ఆదుకుంటాం. మంత్రిగా ఉన్నప్పుడు రైతుల పంటలను ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా మార్కెటింగ్ చేసి వారికి లాభాలు తెచ్చిన అనుభవం ఉంది. మిగిలిన పంటలను కూడా అదేవిధానంలో మార్కెటింగ్ చేస్తాం. రైతులను లాభాల బాటలో నడిపిస్తాం. హెరిటేజ్ కంపెనీ ద్వారా రైతులను నాకు నేరుగా సంబంధాలున్నాయి. వారి సమస్యలపైనా అవగాహన ఉంది. ఈ అనుభవాలన్నీ రైతులను ఆదుకునేందుకు నాకు ఉపయోగపడతాయి.

**ప్రశ్న:** దేవాన్ష్ వ్యవసాయం వైపు వస్తానంటే మీరు ప్రోత్సహిస్తారా?

**లోకేష్:** దేవాన్ష్ వ్యవసాయం చేస్తానంటే తప్పకుండా స్వాగతిస్తా, ప్రోత్సహిస్తా. కానీ నాకు ఉన్న అనుభవాలు దృష్ట్యా సలహాలు కూడా ఇస్తా. వ్యవసాయాన్ని టెక్నాలజీతో అనుసంధానం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం నేర్పిస్తా. తండ్రిగా అది నా బాధ్యత.

**ప్రశ్న:** వ్యవసాయానికి టెక్నాలజీని ఎలా అనుసంధానం చేస్తారు?

**లోకేష్:** నేటి కాలంలో ఇంట్లో కూర్చుని బటన్ నొక్కితే అన్నీ మన కాళ్లదగ్గరకే వస్తున్నాయి. వ్యవసాయానికి కావాల్సిన పనిముట్లు, ట్రాక్టర్లు వంటి యంత్ర పరికరాలను కూడా బటన్ నొక్కి రైతుల ఇళ్లవద్దకే పంపేలా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయాన్ని టెక్నాలజీతో లాభసాటి చేసే విధానాలను అందుబాటులోకి తెస్తాం. వీడియో ద్వారా రైతులు అడిగిన ప్రశ్నలు "రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వీడియో ద్వారా అడిగిన ప్రశ్నలకు యువనేత సమాధానాలు ఇచ్చారు".

**ప్రశ్న:** నా పేరు కాకుమాను శ్రీనివాస్. కొండేపి నియోజకవర్గం. వైసీపీ ప్రభుత్వం 2019లో అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కౌలురైతులకు అనేక హామీలిచ్చి మోసం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక కౌలురైతులను ఎలా ఆదుకుంటారో చెప్తారా?

**లోకేష్:** ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కౌలురైతులకు అందడం లేదు. మేం అధికారంలోకి వచ్చాక కౌలురైతులను ఆదుకునే ఓ కార్యాచరణను ప్రకటిస్తాం. ఇన్ పుట్ సబ్సిడీ మొదలు గిట్టుబాటు ధర కల్పించే వరకు అనేక అంశాల్లో కౌలురైతులను ఆదుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తాం. టీడీపీ పాలనలో రైతులను, కౌలురైతులను సమానంగా ఆదుకుంటాం.

**ప్రశ్న:** శ్రీనివాస్, ఇచ్ఛాపురం: మాకు ఇక్కడ నకిలీ విత్తనాలు ఇస్తున్నారు. పంట నష్టపోవడం వల్ల రైతులు చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మంచి విత్తనాలు అందించి రైతుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నా.

**లోకేష్:** తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉండగా నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే నకిలీ విత్తనాలను అరికడతాం. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటాం. విత్తనాలను టెస్టు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం.

సభకు వచ్చిన రైతుల అడిగిన ప్రశ్నలు

**ప్రశ్న:** నా పేరు రమేష్. టమోటా, హార్టీ కల్చర్ పంటలకు సబ్సిడీలు ఇలా ఇస్తారు?

**లోకేష్:** టీడీపీ పాలనలో హార్టీకల్చర్ రైతులకు పనులను ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేసి కూలి ఖర్చులు తగ్గించాం. టమోటా ధరలు మార్కెట్లో ఉన్న హెచ్చు,తగ్గుల వల్ల అమాంతం పెరిగిపోతూ ఉన్నాయి. టమోటా రైతులను ఆదుకునేందుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఏపీ నుండి రూ.70కోట్లు, కేంద్రం ఇచ్చిన రూ.40కోట్లుతో నిధులు ఖర్చు చేశాం. అక్కడితో ఆగకుండా టీడీపీ అధికారంలోకి వచ్చాక మదనపల్లిలో టమాటా కోల్డ్ స్టోరేజ్ ను నెలకొల్పి టమాటా రైతులను ఆదుకుంటాం. ఎరువులు, పురుగు మందుల ధరలు కూడా తగ్గాల్సి ఉంది. అప్పుడే రైతుకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. వైసీపీ ప్రభుత్వం పెంచిన పన్నులు తగ్గించి, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి అన్ని ధరలను తగ్గిస్తాం. రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. రైతులు కూడా తమకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతున్నా.



**ప్రశ్న:** రమేష్, పుట్లూరు: మా ప్రాంతంలో చీనీ రైతులు అధికంగా ఉన్నారు. ధరల స్థిరీకరణ నిధిపెట్టి మాకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ధరల స్థిరీకరణ నిధి పెట్టి ఆదుకుంటారా?

**లోకేష్:** తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉండగా ధరల స్థిరీకరణ నిధి లేకుండానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నాం. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఆదుకున్న మాదిరి రైతులను ఆదుకుంటాం. చీనీ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా నెలకొల్పి మీ పంటలను ఇతర రాష్ట్రాలు, దేశాలకు పంపి మీకు లాభాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** నాగయ్య, గుంతకల్లు: గత పాలనలో హంద్రీనీవా ద్వారా మా చెరువులకు నీళ్లు వచ్చేవి. నేడు రావడం లేదు. మీరు మళ్లీ అధికారంలోకి వచ్చాక మాకు నీరు ఇస్తారా?

**లోకేష్:** హంద్రీనీవా ప్రాజెక్టును 90శాతం చంద్రబాబు పూర్తి చేశారు. మిగిలిన 10శాతాన్ని కూడా మేం పూర్తిచేసి మీ చెరువులకు నీరు అందిస్తాం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు పుష్కలంగా సాగునీరు అందించారు. పోలవరాన్ని కూడా చంద్రబాబు 72శాతం పూర్తిచేశారు. దాన్ని కూడా పూర్తిచేసి గోదావరి నీళ్లను రాయలసీమకు తెస్తాం. పోలవరంపై జగన్మోహన్ రెడ్డి ఇప్పటికి నాలుగు తేదీలు మార్చాడు. అయినా పని పూర్తవలేదు. జగన్మోహన్ రెడ్డి పని అయిపోయింది. పోలవరాన్ని పూర్తిచేయలేడు. హంద్రీనీవా, పోలవరాన్ని మేం పూర్తిచేసి రాయలసీమలో గడప గడపకు తాగునీటిని అందిస్తాం.

**ప్రశ్న:** మీరు వ్యవసాయ మంత్రి అయితే రైతులకు ఏం చేస్తారు?

**లోకేష్:** వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మారుస్తాం. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, యంత్రపరికరాలు, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు అందిస్తా. అనంతపురం అరటి పంట విదేశాలకు ఏ విధంగా ఎగుమతి చేసి రైతులకు లాభాలు తెచ్చామో, మిగిలిన పంటలను కూడా మార్కెటింగ్ చేసి రైతులకు లాభాలు తెచ్చే చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** నరసింహులు, శింగనమల: మా పొలాల్లో బోర్లు లేవు. మీరు అధికారంలోకి వచ్చాక బోర్లు వేస్తారా?

**లోకేష్:** గత పాలనలో ఎన్టీఆర్ జలసిరి ద్వారా రైతుల పొలాల్లో బోర్లు వేశాం. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ పథకం ద్వారా బోర్లు వేస్తాం.

**ప్రశ్న:** శ్రావణ్, శింగనమల: యువతను వ్యవసాయం వైపు తీసుకొచ్చేందుకు మీరు ఏం చేస్తారు?

లోకేష్:పాడి, పట్టు, ఆక్వా రంగాలను వ్యవసాయ రంగంతో అనుసంధానం చేస్తాం. ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా పంటలను విదేశాలు, ఇతర రాష్ట్రాలకు మార్కెటింగ్ చేస్తాం. వ్యవసాయాన్ని లాభాల బాటలో నడిపిస్తాం. వ్యవసాయం, అనుబంధ రంగాలను మేం అధికంగా ప్రోత్సహించి యువతను వ్యవసాయరంగం వైపు ఆకర్షిస్తాం.

**ప్రశ్న:** కె.నాగరాజు, కళ్యాణదుర్గం: ఆర్బీకే కేంద్రాల వల్ల మాకు ఎటువంటి ఉపయోగం ఉండడం లేదు. డ్రిప్ కూడా రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక సబ్సిడీపై డ్రిప్ ఇస్తారా?

**లోకేష్:** ఆర్బీకే కేంద్రాలు అలంకార కేంద్రాలుగా ఉన్నాయి. అవి ఎప్పుడు చూసినా తాళాలు వేసే ఉంటున్నాయి. మద్యం దుకాణాలు మాత్రం నిత్యం అందుబాటులో ఉంటున్నాయి. ఈ విధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగుతోంది. గతంలో రైతులకు ఇచ్చిన విధంగానే సబ్సిడీపై డ్రిప్ ఇస్తాం.

**ప్రశ్న:** శ్రీధర్, ఉరవకొండ: మీరు ఎప్పుడైనా వ్యవసాయానికి, మట్టికి దగ్గరగా జీవించారా?

**లోకేష్:** రైతులకు, వ్యవసాయానికి దగ్గరగా ఉండేందుకే పాదయాత్ర చేస్తున్నా. పొలాల్లో పనిచేసే వారిని కలుసుకుంటున్నా. వారితో పాటు పనిలో పాలుపంచుకుంటూ వారి కష్టం విలువ తెలుసుకుంటున్నా.

**ప్రశ్న:** బాబురెడ్డి, తాడిపత్రి: మాకు గత పాలనలో అరటి, చీనీ మొక్కలు సబ్సిడీపై ఇచ్చేవారు. నేడు ఇవ్వడం లేదు. మీరు మళ్లీ అధికారంలోకి వచ్చాక ఇస్తారా?

**లోకేష్:** రైతులను ఆదుకోవడం, వారి ముఖంలో చిరునవ్వు చూడడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. గతంలో రైతులకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, సబ్సిడీ పథకాలు అన్నీ కొనసాగిస్తాం.

ముగింపు సందర్భంగా యువనేత మాట్లాడుతూ...

- తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందిస్తాం.
- పంట పెట్టుబడులు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటాం.
- పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం.
- వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు సబ్సిడీపై అందిస్తాం.
- అనంతపురంలో అరటి పంటను ఏవిధంగా విదేశాలకు పంపి లాభాలు వచ్చేలా చేశామో, మిగిలిన పంటలను కూడా అలాగే చేసి రైతులకు లాభాలు తెచ్చే ఏర్పాటు తెస్తాం.
- ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తాం.
- రైతుముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా రైతు సంక్షేమ పాలన అందిస్తాం.
- వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించండి.

## ఇంటిపై పసుపు జెండా.. ఇంటిముందు జగన్ దిష్టిబొమ్మ

(మొదటిపేజి తరువాయి)

మోసం చేసి , రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకు నీ ఫోటో మా ఇంటి ముందు పెట్టాలా. ఐటీలో బీహార్ కంటే వెనక వున్నామని గొప్పగా పెట్టాలా. గంజాయి , డ్రగ్స్ లో మనమే నంబర్ వన్ ఉండి మా పిల్లల భవిష్యత్తు వాటితోనే ముడిపడి ఉందని అందుకే నిన్ను మళ్ళీ గెలిపించాలని చెప్పండి. అప్పుల్లో మనమే నంబర్ వన్ అని చెప్పండి. దాదాపు, 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్రాన్ని కోలుకోలేని దెబ్బ కొట్టినందుకు ప్రతి ఇంటి ముందు నీ బొమ్మను అతికించాలా? అని అడగండ.దౌర్జన్యాలు, దాడుల్లో బీహార్ కంటే మనమే ముందున్నాము అని చెప్పండి. కోర్టులలో మొట్టికాయలు వేపించుకోవడంలో మనది దేశంలోనే ఎవరూ సాటి లేరని ఆ రికార్డ్ మనకే దక్కినందుకు పెట్టుకోవాలా. చెప్పిన అబద్ధాలు పదే పదే చెప్పి ప్రజల్ని మోసం చెయ్యడం లో మనకు తిరుగులేదని చెబుతున్నందుకు మళ్లీ నమ్మాలా. కేసుల కారణం గా కేంద్రం నుండి మన రాష్ట్రానికి రావలసిన అన్ని అడగకుండా కేవలం. అప్పులు తప్ప .ఏమి అడగలేకపోతున్నందుకు మీ ఫోటోలు పెట్టాలా. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితి కి రాష్ట్రాన్ని తీసుకొచ్చి నందుకా. ప్రజలకు చార్ అణా పంచి , మనము బార్ అణా మింగటం తప్ప మనకు ఏమీ చేతకాదు అని చెప్పండి. మరొక్క సారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సాంతం నాకేస్తాం అని చెప్పండి. బాబాయి ని చంపించిన ఘనత కూడా మాదే అని చెప్పండి. అప్పులు తెచ్చి ఈ రాష్ట్రాన్ని రాక్షస రాజ్యంగా పరిపాలిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో గట్టిగానే బుద్ధి చెబుతామని ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి వివరించి చెప్పండి. పైన తెలిపినటువంటి అంశాల్లో ఏ ఒక్కటి తగ్గేదే లే. అనే ప్రతి ఇంటి ముందు నీ ఫోటోలు పెట్టాలా అని చెప్పండి అని కన్నా పిలుపునిచ్చారు.

# ప్రచారం ఫుల్ - సంక్షేమం నిల్

భారతదేశంలో సంక్షేమ పథకాలకు ఆద్యులు స్వర్గీయ ఎన్టీ రామారావు, తెలుగుదేశం పార్టీ. పేదవారికి కూడు. గూడు. గుడ్డ కల్పించాలనే మహత్తర లక్ష్యంతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం. రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పథకం, వృద్ధాప్య పింఛన్లు పేదలకు అందించడమే కాక , ప్రపంచంలోనే నాటి సోవియట్ రష్యాలో తప్ప మరే దేశంలోనూ లేని విధంగా పేదలకు పక్కా గృహ నిర్మాణం చేపట్టి సంక్షేమ రాజ్యానికి భాష్యం చెప్పిన పార్టీ తెలుగుదేశం. ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు మరిన్ని పథకాలు జోడించి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసిన దార్శనికుడు చంద్రబాబు నాయుడు. కానీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన చంద్రబాబు కృషిని ఆయన సాధించిన అభివృద్ధి మరుగు పరచింది. చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు. శ్రేణులు ప్రజలకు వివరించలేక పోయారు. గోరంత చేసి కొండంత ప్రచారం ద్వారా సంక్షేమానికి 'బ్రాండ్' తానే అన్నట్లు ప్రజలను భ్రమింప చేస్తున్నది వై ఎస్ జగన్.

పథకాలకు పేర్లు మార్చడమే తప్ప వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో డొల్లతనం' వై ఎస్ ఆర్ భీమా' పథకం పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని దేశంలోఎక్కడా లేనివిధంగా ' చంద్రన్న భీమా' పథకానికి రూపకల్పన చేసి 2 కోట్ల 47 లక్షల మంది ప్రజలకు అక్టోబరు 2, 2016 గాంధీ జయంతి నాటి నుండి భీమా సౌకర్యం కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం. జగన్మోహన రెడ్డి అధికారం లోకి వచ్చిన తరువాత చంద్రన్న భీమా పథకాన్ని రద్దు చేశారు. 2019 జూన్ 1 నుండి 2021 జూలై 1 న 'వై.ఎస్.ఆర్ భీమా' అమలు చేసే వరకు భీమా ప్రయోజనాలు కల్పించకుండా వేలాది మంది లబ్ధదారులకు అన్యాయం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. చంద్రన్న భీమా పథకం, వై ఎస్ ఆర్ భీమా పథకాలను పోల్చి చూస్తే జగన్ సంక్షేమ బండారం బయట పడుతుంది. సంక్షేమం అంటూ ప్రజల నెత్తిన కుచ్చు టోపీ పెడుతోంది ప్రభుత్వం. చంద్రన్న భీమాలో లబ్ధిదారుల సంఖ్య 2 కోట్ల 47 లక్షల మంది ఉంటే, వై ఎస్ ఆర్ భీమాలో 1 కోటి 48 లక్షల 26 వేల 200 మంది లబ్ధిదారులను నమోదు చేసి వారిలో 36 లక్షల 59 వేల 366 మందిని అనర్హులుగా ప్రకటించి కేవలం 1 కోటి 11 లక్షల 66 వేల 834 మందికి (ఎస్సీ 21,90,057 ఎస్టీ 6,68,616 బిసి 54,89,083 ఓసి 23,79,144 మైనారిటీ 4,39,743) వై ఎస్ ఆర్ భీమా వర్తింప చేశారు.

వైఎస్ఆర్ భీమాకు ఎంపిక చేసిన లబ్ధిదారులలో 63 లక్షల 12 వేల 415 మంది ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన క్రింద, 44 లక్షల 44 వేల 731 మంది ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన క్రింద (మొత్తం 1 కోటి 7 లక్షల 67 వేల 146 ) అతి తక్కువ ప్రీమియంతో భీమా రక్షణ కల్పించే అవకాశం ఉన్నా కూడా 64 లక్షల మందికి మాత్రమే భీమా ప్రీమియం చెల్లించిన ప్రభుత్వం ఇది. గత చంద్రన్న భీమా లబ్ధిదారులలో 1 కోటి 35 లక్షల 33 వేల 166 మందికి వై ఎస్ ఆర్ భీమా దూరం చేశారు. అంటే వై ఎస్ ఆర్ భీమాలో నమోదు కన్నా తొలగింపులే అధికం.


18 - 50 ఏళ్ల మధ్య వయసు గలవారు సహజ మరణం చెందితే వారి కుటుంబానికి రూ.2 లక్షలు చంద్రన్న భీమాలో ఇస్తే దానిని వైయస్ఆర్ భీమాలో లక్షకు కుదించారు. గృహిణులు, గర్భిణీలకు వైయస్ఆర్ భీమా వర్తింప చేయని పరిస్థితి. 51-60 ఏళ్ల మధ్య వయసు గలవారు సహజ మరణం చెందితే చంద్రన్న భీమాలో రూ.30,000 ఇస్తే వైయస్సార్ భీమాలో పూర్తిగా తీసేసారు. 18-70 ఏళ్ల లోపు వారు ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత అంగ వైకల్యం ఏర్పడినా చంద్రన్న భీమాలో రూ.5 లక్షలు పరిహారం అందించారు. కానీ వైయస్సార్ భీమాలో దీనిని 51-70 ఏళ్ల లోపు వారికి రూ.3 లక్షలకు కుదించారు. తెలుగుదేశం హయాంలో కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే అదే రోజు మట్టి ఖర్చుల కోసం రూ.5 వేలు ఇవ్వటమే కాక, 11 వ రోజుకు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాకు భీమా పరిహారం నేరుగా చెల్లించింది. కుటుంబ పెద్ద కోల్పోయిన విషాద సమయంలో ఆ కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా కలిపించింది నాటి చంద్రన్న ప్రభుత్వం. దాదాపు రెండున్నర ఏళ్లలో 84000 కుటుంబాలకు చంద్రన్న భీమా ద్వారా సుమారు రూ.4500 కోట్లు లబ్ధి చేకూరింది.

### చంద్రన్న భీమా - వైఎస్ఆర్ భీమా మధ్య పోలిక

| విషయం | చంద్రన్న భీమా | వైఎస్ఆర్ భీమా |
|---|---|---|
| లబ్ధిదారుల సంఖ్య | 2.47 కోట్లు | 1,11,66,834 మంది |
| కవరేజి | కుటుంబం మొత్తానికి | కుటుంబంలో ఒక్కరికి |
| గృహిణులు | వర్తింపు | వర్తించదు |
| సహజ మరణం 18 – 50 ఏళ్ళ మధ్య | రూ. 2 లక్షలు | రూ. 1 లక్ష |
| సహజ మరణం 51 – 60 ఏళ్ళ మధ్య | రూ. 30,000/- | భీమా వర్తించదు |
| ప్రమాదంలో మరణం, శాశ్వత అంగవైకల్యం 18 – 50 ఏళ్ళ మధ్య | రూ. 5 లక్షలు | రూ. 5 లక్షలు |
| ప్రమాదంలో మరణం, శాశ్వత అంగవైకల్యం 51 – 70 ఏళ్ళ మధ్య | రూ. 5 లక్షలు | రూ. 3 లక్షలు |
| మట్టి ఖర్చులు | రూ. 5,000/- | ఏమీ లేవు |
| స్కాలర్ షిప్ | రూ. 1200/- 4 ఏళ్ళ పాటు | ఏమీ లేవు |

చంద్రన్న భీమా క్లెయిమ్ లలో దాదాపు 99 శాతం పరిష్కారం కాగా సంక్షేమం అంటే మేమే అని చెప్పుకునే జగన్మోహన రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు 31590 భీమా క్లెయిమ్ లకు గాను పరిహారం అందించింది 3200 (షుమారు 10%) కుటుంబాలకు మాత్రమే. భీమా క్లెయిమ్స్ లో కూడా పదిహేను రోజుల్లోపు ఇస్తామన్న పది వేల రూపాయలు ఇవ్వకుండా నిధులు లేవని, ఇంకా ఇతర కారణాలు చూపుతూ బాధిత కుటుంబాలకు అండగా నిలవని అమానవీయ ప్రభుత్వం ఇది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరణాల శాతం పెరిగింది కాని విచిత్రంగా వైయస్ఆర్ భీమా పథకం లబ్ధి దారుల సంఖ్య తగ్గుతోంది. చంద్రన్న భీమా వలన స్వాంతన పొందిన కుటుంబాలతో పోలిస్తే వైయస్సార్ భీమా వలన స్వాంతన పొందిన కుటుంబాలు పది శాతం మాత్రమే కానీ ప్రచారం మాత్రం వంద శాతం ఎక్కువ. రూపాయి ఇచ్చి మూడు రూపాయలు ఇచ్చినట్లు ప్రకటనలు ఇవ్వడం, పావలా పనికి ముప్పావలా ప్రచారం చేసుకునే జగన్మోహన రెడ్డి ధోరణి గమనించి ప్రజలు విస్తుపోతున్నారు. ఎన్నో ప్రజోపయోగమైన పనులు, సంక్షేమ పథకాలు అమలుచేసి కూడా ప్రజల మనసుకు చేరేటట్లు తెలుగుదేశం నాయకులు ప్రచారం చేయలేకపోవడం వలన పార్టీకి నష్టం వాటిల్లిందనేది సత్యం. వైకాపా ప్రభుత్వ బూటకపు సంక్షేమాన్ని ఇంటింటికి తిరిగి విపక్షాలు వివరించాలి. కొందరిని కొంత కాలం మోసం చేయగలం అందరిని ఎల్లకాలం మోసం చేయలేం అనేది ఎంత నిజమో ప్రస్తుతం నిరూపితం అవుతోంది. ప్రజలలో విశ్వసనీయత కోల్పోయిన జగన్ రెడ్డి ఇప్పుడు పార్టీ నాయకుల విశ్వాసం కూడా కోల్పోతున్నారు. ప్రజలకు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కట్టిన అబద్ధపు తెరలు ఒకటొకటిగా తొలగి రాష్ట్రంలో సంక్షేమం నిల్ - ప్రచారం ఫుల్' అని తెలుసుకుంటున్నారు. ఇక రాబోయే రోజులు అధికార పక్షానికి గడ్డు కాలమే.



**లింగమనేని శివరామ ప్రసాద్,**
ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు

## రేపు విజయవాడలో ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సదస్సు

ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం సమావేశం 10వ తేదిన విజయవాడలోని. బాలోత్సవ భవన్‌లో, బందర్ రోడ్ (వంగవీటి రంగా గారి ఇంటి ప్రక్కన) జరుగుతుందని ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గోలి వసంత కుమార్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సర్పంచుల సదస్సుకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బి.రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు పాల్గొటారు. జిల్లాలోని సర్పంచులు పడుతున్న ఇబ్బందులపైనా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దొంగిలించడం పైనా, నరేగా నిధుల పైనా, సర్పంచుల అధికారాలను తీసివేయడం గూర్చి, గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు, గృహసారదులు, సచివాలయ కన్వీనర్ల ద్వారా సర్పంచుల హక్కులు - అధికారాలు, విధులు - బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం గురించి, వివిధ సమస్యలపై ఈ సదస్సులో సవివరంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ పథకాన్ని రూపొందించి తీర్మానాలు చేస్తారని ఆయన చెప్పారు. ఉమ్మడి కృష్ణాజిల్లా లోని సర్పంచులందరూ అన్ని పార్టీలకు చెందిన వారు రాజకీయాలకతీతంగా ఈ సదస్సులో పాల్గొనాలని ఆయన కోరారు.



తాడికొండ నియోజకవర్గంలో గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు, తెనాలి శ్రావణ్ కుమార్ చేపట్టిన సామజిక న్యాయ చైతన్య యాత్ర 7వ రోజు పొనుగుపాడు నుండు ప్రారంభం అయ్యి మెరికపూడి, నుదురుపాడు కండ్రిగ వరకు సాగింది. ప్రతి పల్లెల్లో శ్రావణ్‌కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నుదురుపాడు గ్రామంలో వున్నా మాజీ మంత్రి పుష్పరాజ్ ఘాట్‌ను సందర్శించి వారికీ ఘనంగా నివాళులు అర్పించారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం బూటకం: ఆలపాటి రాజా



జగన్ తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఎందుకూ పనికిరాదని, వైద్యరంగాన్ని పూర్తి గా నిర్వీర్యంచేసిన వైసీపీప్రభుత్వం, 4ఏళ్ల నుండీ ప్రభుత్వ ఆసుపత్రుల్ని నిర్లక్ష్యంచేసి, తగినంత మంది వైద్యులు, సిబ్బందిని నియమించకుండా కాలయాపన చేసిందని, పీ.హెచ్.సీలు ఉన్నాయో లేవో అనే అనుమానం ప్రజల్లోఉందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళగిరి లోని పార్టీ జాతీయకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "ప్రభుత్వాసుపత్రుల్లో కనీససౌకర్యాలు కల్పించలేని జగన్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ అనే కామెడీ ప్రోగ్రామ్ కు శ్రీకారంచుట్టింది. ప్రజల్ని కాపాడటానికే 2,875మంది వైద్యులతో వైద్య సేవలు అందించడానికే కార్య క్రమం చేపట్టామని చెప్పడం పచ్చి బూటకం. ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఎలాంటి వసతులు, సౌకర్యాలు కల్పించకుండా, తగినంత సిబ్బందిని నియమించకుండా, మందులు, ఇతరసామగ్రి అందించకుండా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని చెప్పడం సిగ్గుచేటు. పేదలకు ఎంతోఉపయోగపడే ఆరోగ్యశ్రీ వ్యవస్థను కూడా జగన్ నిర్వీ ర్యం చేశాడు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లిం చకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు పేదలకు వైద్యసేవల్ని నిరాకరిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వా సుపత్రుల్లో తగినంత సిబ్బందిని, వైద్యపరికరాలు, మందుల్ని అందించలేని ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థతో ప్రజలప్రాణాలు కాపాడుతుందా? చంద్రబాబు హయాంలో ప్రజలకు అందిన వైద్యసేవలెన్నో, ఇప్పుడురాష్ట్రంలో అమలవుతున్న సేవలు ఏమిటో ప్రభుత్వంచెప్పగలదా? తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్, 108, 104 వాహనసేవలు, గిరిజ నప్రాంతాల్లో మొబైల్ వాహనేసేవలు చంద్రబాబు హయాంలో నిర్విరామంగా పేదలకు అందు బాటులో నిలిచాయి. చంద్రబాబు ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించడనికి తీసుకొచ్చిన అనేకపథకాల్ని జగన్ రాగానే రద్దు చేశాడని అన్నారు.

## రాష్ట్రంలో యథేచ్ఛగా భూకబ్జాలు: పిల్లి మాణిక్యరావు



జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని భూముల్ని పంచభక్ష పరమాన్నాలుగా భుజిస్తు న్నాడని, ముఖ్య మంత్రికి భూములంటే ఎంతో మోజని, వై.ఎస్.రాజారెడ్డి మైన్స్ ఉన్న వ్యక్తిని చంపి, అతని భూముల్ని లాక్కుంటే, అతని బాటలోనే మనవడు జగన్ నడుస్తున్నాడని, విజయసాయి రెడ్డి, వై.వీ.సుబ్బారెడ్డి, సజ్జల వంటి వారి సాయంతో రాష్ట్రంలో యథేచ్ఛగా భూకబ్జాలు చేస్తున్నాడని, టీడీపీ అధికారప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "తన భూముల స్వాహాలో భాగంగా జగన్ చుక్కల భూము లకు ఎసరుపెట్టాడు. ఆ భూముల్ని సాగు చేసుకుంటున్న అసైన్డ్ దారులకు చుక్కలు చూపిస్తున్నారో, వైసీపీ భూకబ్జాదారులకు చుక్కలభూముల్ని, దేవాదాయభూముల్ని అప్పనంగా కట్టబెడుతున్నారో ప్రభుత్వం సమా ధానం చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వేలాది ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూములు అన్యా క్రాంతమయ్యాయి. భూములు సాగు చేసుకుంటున్నవారిని భయపెట్టి అధికారులసాయంతో ఆభూముల్ని వైసీపీనేతలు వారిపేర్లతో రికార్డుల్లోకి ఎక్కించుకున్న ఘ టనలు కోకొల్లలు. విశాఖపట్నం చుట్టుపక్కల విజయసాయి మొదలు వైసీపీఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర వ్యాప్తంగా అయినకాడికి భూముల్ని స్వాహా చేశారు. వైసీపీ గ్రామస్థాయి నేతనుంచి రాష్ట్రస్థాయి నేతవరకు అందరూ భూకబ్జాల్లో మునిగితేలుతు న్నారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వందలఎకరాల భూమిని కబ్జా చేసినట్టు టీడీపీయువనేత నారాలోకేశ్ మొన్ననే గూగుల్ మ్యాప్ ద్వారా బయటపెట్టాడు. ప్రజలముందు తానేదో పెద్ద నీతిమంతుడిలా పోజులుకొట్టే కేతిరెడ్డి, లోకేశ్ కు సమాధానంచె ప్పలేక పిచ్చిప్రేలాపనలు పేలుతున్నాడు. కేతిరెడ్డి బాటలోనే మంత్రి ఉషశ్రీచరణ్ అనంతపు రం జిల్లా కనగానపల్లెలో 160ఎకరాలు ఆక్రమించారు. జగన్మోహన్ రెడ్డి వేల ఎకరాలు భూ కబ్జాలుచేస్తుంటే, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు, బంధువులు వారివారిస్థాయిల్లో అయిన కాడికి హాంఫట్ చేస్తున్నారని అన్నారు.

# వృద్ధిరేటు.. అనుమానాల పుట్ట

భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే వరుసగా రెండో సంవత్సరంలో కూడా మన రాష్ట్రంలో అత్యధిక అభివృద్ధి రేటు గత సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిఎస్టిడిపి రాష్ట్ర స్థూల ఆదాయం 16.2% పెరిగింది.దాని ముందు ఆర్థిక సంవత్సరంలో 11.2% అప్పుడు కూడా దేశంలో అత్యధిక వృద్ధి రేటు మనదేనట.2021 బి22 లో 11, 33, 837 కోట్ల రూపాయలుగా ఉన్న జి ఎస్ డి పి 2022 బి23 వచ్చేసరికి రూప్ 13, 17, 728 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయంలో వృద్ధి 36.9 శాతం, పారిశ్రామిక వృద్ధి 23.36%, సేవారంగంలో వృద్ధి రేటు 40.45%. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంత బ్రహ్మాండంగా ఉంటే మనం ఎగిరి గంతెయ్యాలి కదా.. కానీ పరిస్థితి చూస్తే అధ్వానంగా ఉంది. సొంత ఆలయానికి మించి అలవిమాలిన అప్పులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. సందేహాస్పదమైన వృద్ధిరేటును అడ్డం పెట్టుకొని అప్పు మీద అప్పు చేయటం ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ఉద్యోగాలకు సకాలంలో జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. డీఏ బకాయిల చెల్లింపు ఊసే లేదు. పదవి విరమణ చేస్తే గ్రాట్యుటీ బకాయిలు ఇవ్వడానికి సొమ్ములు లేవు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. సాగునీటి ప్రాజెక్టుల లో పురోగతి ఏమాత్రం కనిపించడం లేదు. రాజధాని లేదు, దాని నిర్మాణ పనులు జరగడం లేదు. అయినా అప్పులు చేయనిదే గడవని పరిస్థితి ఇదంతా చూస్తుంటే అగమ్య గోచరంగా ఉంది. మరి ప్రభుత్వం చెబుతున్న దేశంలోనే రికార్డ్ వృద్ధిరేటు 16.2% ఎక్కడికి వెళ్లింది. స్థూల ఆదాయం 16.2 శాతం పెరిగిందని అంటారు. పరిస్థితి ఇలా ఉంటే లక్ష కోట్ల వరకు అప్పు చేయవలసిన అవసరం ఎందుకొచ్చింది? రాష్ట్ర సొంత ఆదాయంలో మాత్రం ఆ మేరకు వృద్ధి ఏమాత్రం కనిపించడం లేదు. రాష్ట్ర జిఎస్టి డిపి ఆ మేరకు పెరగడం లేదు. అప్పులు చేయనిదే ముందుకు వెళ్లలేని పరిస్థితి. జెన్కో చేత లిక్కర్ బాండ్లు కొనిపిస్తే గాని ప్రభుత్వం ముందుకు నడవని దయనీయ పరిస్థితి. చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చిన పంచాయతీ నిధులను లాగేస్తున్నారు. అయితే ఈ మొత్తాలను బయట ఖర్చుపెట్టిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు. మరి ఎక్కడి నుంచి వచ్చాయి దేశంలోనే రికార్డ్ స్థాయిలో జి ఎస్ టి డి పి అంచనాలు. ఈ ప్రభుత్వం చెప్తున్నా ఈ వృద్ధి అంతా అసలు నిజమేనా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ముందుగా మన ప్రభుత్వ రాబడి విషయానికి వస్తే 2022బి 23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అప్పులకు, సొంత ఆదాయానికి అసలు పొంతన కనిపించడం లేదు.2021బి 22లో 94,751 కోట్ల ఆదాయం (ఫిబ్రవరి వరకు) అదే 2022బి 23లో 1,04, 255 కోట్ల ఆదాయం అంటే సొంత ఆదాయంలో పెరుగుదల 10 శాతం మాత్రమే నని స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ వృద్ధి కూడా మద్యం అమ్మ కాలు పెరిగినందువలోనట. 2021బి 22 ఫిబ్రవరి దాకా ఉన్న 11, 954 కోట్ల ఆదాయం 2022బి 23 కి 13,599 కోట్లు అంటే 2 వేల కోట్లు. దానిమీద జిఎస్టి ఇంకొక రెండు వేల కోట్లు వెరసి 4000 కోట్లు ఆదాయం వచ్చింది. మద్యం ధరలు పెంచకుండా ఉంటే ఇంత జిఎస్టి ఎక్సైజ్ ఆదాయం వచ్చేది కాదు. అప్పుడు జిఎస్టి వృద్ధి రేట్లు కేవలం 6% అవుతుంది కదా. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 6% ఆరు శాతం మాత్రమే అదే ఉత్పాదక రంగంలో ఉంటే మరి జిఎస్ డిపి మాత్రం 16.2 శాతం ఎలా వస్తుంది. మూలధన వ్యయానికి వస్తే రాష్ట్రంలో ప్రాజెక్టులు, రోడ్లు మౌలిక సౌకర్యాలపై విపరీతంగా ఖర్చు పెట్టేసారని దానివల్ల ఆర్థిక రంగంలో వి పరీతంగా డబ్బు చలామణీ అయిందని అనుకున్నా లేదా చేతులు మారిందని భావించిన ఆ కారణంగా ప్రతిసారి పన్నులు వచ్చాయని స్థూల ఉత్పత్తి పెరిగిందని వాదించాలని అనుకున్నా 20 22బి 23లో మూలధనం కింద వేసిన అంచనా 29, 916 కోట్లు ఫిబ్రవరి దాకా ఖర్చు పెట్టింది 7,780 కోట్లు మాత్రమే అంటే కేవలం నాలుగు శాతం అన్నమాట. ఈ 7,880 కోట్లతోనే రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సౌకర్యాలు, పాఠశాల నిర్మాణాలు నాడుబి నేడు లో సమస్తం ఖర్చుపెట్టిన మొత్తం మాత్రమే కావటం గమనార్హం మరి దీనిలో కాంట్రాక్టర్లకు చెల్లించింది ఎంతో తెలియదు. అసలు ఖర్చే పెట్టినప్పుడు, పెట్టుబడి ఎంత తక్కువగా ఉన్నప్పుడు ఆర్థిక రంగంలో క్రయవిక్రయాలు ఎక్కడ జరుగుతాయి. స్టీలు, సిమెంటు లాంటి భారీ విక్రయాలు జరిగితేనే కదా ఆస్తుల కల్పన జరిగేది. ఇటువంటి పరిస్థితుల్లో 16.2 శాతం జీఎస్ టీడిపి ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదు. బటన్ నొక్కుడు సబ్సిడీల కోసం ఖర్చు పెట్టింది 22, 765 కోట్లు గత సంవత్సరం ఇదే కాలానికి 17, 234 కోట్లు అంటే 25 శాతం పైనే ఖర్చు పెట్టారు. కానీ ఇది కూడా డొల్ల వాదనే. ఎందుకంటే నవరత్నాలు స్కీములో చాలా వాటికి ఇంతకు ముందు ఉన్న పేర్లు మార్చి జగనన్న పేరు తగిలించారు. తెలుగుదేశం హయాంలో 2019 వరకు సామాజిక పెన్షన్లు 54 లక్షలు గా ఉంటే వైసీపీ ప్రభుత్వం వచ్చి వాటిని 63 లక్షలు చేసింది ఫీజు రీయింబర్స్మెంట్ వైసిపి ప్రభుత్వం కొత్తగా పెట్టింది ఏమీ కాదు, ఇంతకు ముందు నుంచి ఉన్నదే. వసతి దీవెన అంటే హాస్టల్లో ఇంతకుముందు కూడా ఉన్నవే కొత్తగా పెట్టినవి ఏమీ కావు. మధ్యాహ్న భోజన పథకం పరిస్థితి కూడా అదే. కుల ప్రాతిపదికన కార్పొరేషన్లు వైసీపీ సృష్టి ఏమి కాదు, ఇంతకుముందు ఉన్నవే. అలాగే వాటికి సంబంధించిన స్కీములు కూడా కొత్తవి ఏమీ కాదు. ఆసరా అంటే పసుపు కుంకుమ స్కీమే కదా, ఇవన్నీ పాత ఖర్చులే. కొత్తగా వచ్చింది అమ్మ ఒడి ఒక్కటే. మరి ఏ పెట్టుబడులతో ఆర్థిక రంగంలో డబ్బులు చేరాయి. నిజంగా డబ్బులు ఖర్చు జరిగాయా వృ ద్ధి రేటు పెరిగిందా? మరి ఏమి లేకుండా ఈ 16 12% వృద్ధి ఎక్కడ నుంచి వచ్చిందో రాజకోట రహస్యం మాదిరిగా ఉంది. సెక్టార్ల వారీగా వృద్ధిరేటు అంచనాలు ఎలా సేకరించారు, అందుకు పాటించిన విధానం ఏమిటి .జీఎస్టీ మదింపు సైజు ఎంత, దాని కోసం తీసుకున్న ప్రాంతాలు లేదా యూనిట్లు ఏమిటి అన్న అనుమానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు ఆర్థిక నిపుణులతో కమిటీ వేసి ప్రజల అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

**నీలాయపాలెం విజయకుమార్,**
రాష్ట్ర అధికార ప్రతినిధి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్లలో ఏడుసార్లు కరెంట్ చార్జీలు పెంచింది. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి టీచర్లు రోడ్డెక్కితే వారిని ఎలక్షన్ విధుల్నించి తప్పించింది. ఏది అడిగినా ఏదోరకంగా అన్యాయమే జరిగింది.

– పల్లా శ్రీనివాస్, పార్లమెంటరీ అధ్యక్షులు



# వైసీపీ తప్పుడు విధానాలపై బహిరంగ చర్చకు సిద్ధం : అనిత



వైసీపీ తప్పుడు విధానాల పై నేను బహిరంగ చర్చకు సిద్ధమని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత సవాల్ విసిరారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో సంచులేసుకుని తిరిగే భజన బృందాన్ని చూసాను వీరు జగనన్నే మా భవిష్యత్ అన్న స్టిక్కర్లు అంటిస్తున్నారు. 16 నెలలు చిప్పకూడి తిని మూడున్నరేళ్లుగా బెయిల్ పై ఉన్న వ్యక్తా ఏపీ భవిష్యత్తా అని ప్రశ్నించారు. పాపాల కుప్పగా తయారయ్యాడు జగన్ మాట తప్పుడు మడం తిప్పడు అన్న వారి నాలుక కోసేయాలి అని అన్నారు. నేను చెప్పిన తప్పుడు విధానాల పై ఎవరొచ్చినా నేను చర్చకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు మధ్య నిషేధం కాస్త మధ్య నియంత్రణ గా మారింది అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజలను కోళ్ల ఫారం లో కోళ్ళని చూసినట్టు చూస్తున్నాడు. సొంత బినామీ కంపెనీలు తెచ్చి సొంత బ్రాండ్లు మార్కెట్ లో ముంచెత్తారు. ప్రమాణ స్వీకారం రోజునే కరెంట్ రేట్లు తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికిఆరు నెలలకే విద్యుత్ చార్జీలు పెంచేసి నేడు నయవంచనకు గురి చేసాడు అని అన్నారు.

మూడున్నరేళ్లలో ఏడు సార్లు కరెంట్ చార్జీలు పెంచాడు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి టీచర్లు రోడ్డెక్కితే వారిని ఎలక్షన్ విధుల్నించి తప్పించాడు. 45 సంవత్సరాలకు 3 వేలు ఫెన్షన్ ఇస్తానని అనలేదా అని ప్రశ్నించారు. హెూదా, రైల్వే జోన్, మెట్రో రైల్ ప్రాజెక్ట్ సంగతి చెప్పలేదా. ఇది మాట తప్పడం, మడమ తిప్పడం కాదా అని ప్రశ్నించారు.

పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ మా భవిష్యత్తు కాదు మా దరిద్రం అని ప్రజలనుకుంటున్నారు. సంక్షేమం పేరుతో డబ్బులు పంచడం కాదు అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారన్నారు. అందుకే రాష్ట్రంలో యువత గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారు యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.. జగన్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా మోసగిస్తుంది అని అన్నారు సమావేశంలో జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి దక్షిణ నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు కెదారి లక్ష్మి . ఈతలపాక సుజాత, కురిమిల లీలావతి గనగళ సత్యవతి ఉమారాణి తోట శ్రీదేవి ఉమా రాంబాయి వెంకట లక్ష్మీ సౌజన్య మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల నుంచే అవినీతి క్యాన్సర్ గడ్డకు ఆపరేషన్ !


## నేల చూపులు చూస్తున్న జగన్



ఎన్ బి సుధాకర్ రెడ్డి
రాష్ట్ర అధికార ప్రతినిధి

సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో అక్రమాలు, అవినీతి క్యాన్సర్ లా పరిణమించింది. మీ బిడ్డనంటూ ప్రజల ముందుకు వచ్చే జగన్ రెడ్డి క్యాన్సర్ గడ్డలా తయారయ్యారని శుక్రవారం చంద్రబాబు నాయుడు నెల్లూరులో చెప్పారు. జోనల్ సమీక్షా సమావేశంలో అరాచక పాలనపై ఆయన ధ్వజమెత్తారు. పులివెందులలో జగన్ ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలలో పులివెందులలో జగన్ గెలుపు, ఓటమి చర్చనీయాంశంగా మారింది. మేధావులు, రాజకీయ పరిశీలకులు దీనిపై రకరకాల విశ్లేషణలు చేస్తున్నారు. 1978లో డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి తొలిసారి ఇక్కడి నుంచి రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తరువాత ఆయన ఇందిరా కాంగ్రెస్ లో చేరి మంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన కుటుంబ సభ్యులే అక్కడ ఎమ్మెల్యేగా ఎన్నిక అవుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి టిడిపి అభ్యర్థి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డిపై 2014 లో 75,243 ఓట్లు, 2019లో 90,120భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో పులివెందులలో ఆయనను ఓడించడం సాధ్యమా అన్నది ప్రశ్న. పురాణాలు, చరిత్రను పరిశీలిస్తే ఇలాంటి నిరంకుశ పాలకులు కుప్పకూలి పోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. తాజా పరిణామాలు పరిశీలిస్తే కూడా జగన్ కోట బీటలు వారిందని చెప్పడానికి చాలా తార్కాణాలు ఉన్నాయి. తాజాగా జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో పులివెందులకు చెందిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు చెందిన పట్టభద్రులు వైకాపా అభ్యర్థికి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఆఖరికి జగన్ స్వంత నియోజక వర్గం పులివెందులలో కూడా వైకాపాకు భారీ గండి పడింది. 2017 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి బి టెక్ రవి (మా రెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి ) వై ఎస్ వివేకానంద రెడ్డిపై విజయం సాధించారు. ఆయన 2010, 2011 లో జరిగిన ఉప ఎన్నికల్లో పులివెందులలో వై ఎస్ విజయమ్మతో పోటీ చేసి ఓడి పోయారు. ఇప్పుడు పులివెందుల టిడిపి ఇంచార్జిగా ఉన్నారు. రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అనూహ్య విజయం సాధించింది.108 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో జరిగిన ఎన్నికల్లో ప్రజల నాడి జగన్ కు వ్యతిరేకంగా ఉందని తెలిపోతోంది. పట్టభద్రులు మూడు ప్రాంతాలు, అన్ని వర్గాలు, కులాలు, ఆర్థిక, సామాజిక స్థాయిలకు చెందిన వారు కాబట్టి వీరి తీర్పును ఒక నమూనాగా తీసుకోవచ్చు. ఇది లా ఉండగా తన బాబాయి వై ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు వల్ల జగన్ భారీ కళంకాన్ని మూట గట్టు కున్నారు. తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల కూడా ఆయనను వదిలి వెళ్లి పోయారు. ఆయన సిఎం అయిన తరువాత ఏనాడూ ప్రజలకు అందుబా టులో లేరు. ఒక వేళ నియోజక వర్గంలో పర్యటించినా పరదాల మాటున దాక్కుని సాదారణ ప్రజలను పలకరించడం లేదు. ఇవన్నీ వెరసి అక్కడి ప్రజల్లో జగన్ పట్ల వ్యతిరేకతకు కారణంగా మారుతున్నాయి. తొలి నుంచి కూడా ఇక్కడ వై ఎస్ కుటుంబానికి ప్రజల్లో వ్యతిరేకత ఉంది. అయితే డబ్బు ఖర్చు పెట్టి, దౌర్జన్యం చేసి, రిగ్గింగుకు పాల్పడి భారీ మెజారిటీ జమ చేసుకుంటున్నారు. ఎన్నికలు కట్టుదిట్టంగా జరిగితే వై ఎస్ కుటుంబానికి ఓటమి తప్పదు.1996 లోక్ సభ ఎన్నికల్లో వై ఎస్ రాజశేఖర రెడ్డి కడప లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసి టిడిపి అభ్యర్థి కందుల రాజమోహన్ రెడ్డిపై కేవలం 5435 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలిచారు. అంటే చావు తప్పి కన్ను లొట్ట బోయిన చందంగా గెలిచారని చెప్పవచ్చు. అంటే బలమైన అభ్యర్థి రంగంలోకి దిగితే వై ఎస్ కుటుంబాన్ని ఓడించడం పెద్ద లెక్కేమీ కాదని చెప్పవచ్చు. ఈ సారి చంద్రబాబు సమర్థుడైన బి టెక్ రవిని పార్టీ ఇంచార్జిగా పెట్టారు. పులివెందులకు చెందిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించారు. పార్టీ శ్రేణులను పటిష్ట పరుస్తున్నారు. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణునిలా సారథ్యం వహిస్తున్నారు. కుక్కను కుందేలు తరిమి నట్టు అక్కడి ప్రజలు జగన్ పై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారు. ఇది గమనించిన జగన్ వై నాట్ కుప్పం అన్న నినాదం మరచి పోయి హౌ టు సేవ్ పులివెందుల అన్న ఆందోళనకు గురవతున్నారు. పట్టభద్రుల, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ముందు నెత్తి కెక్కిన జగన్ కళ్ళు ఇప్పుడు నేల వైపు బిక్కరి చూపులు చూస్తున్నాయి. అభద్రతా భావం ఆయనను వెంటాడుటున్నది.

## ఎండాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



రాజీవ్ నగర్ ఏరియాలో డ్రైనేజీ కాలువలు మూసుకొని పోయి మురుగు నీరు రోడ్ల పై పారుతున్న అంటు వ్యాధులు జ్వరాలు తో ప్రజలు బాధపడుతున్న పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలుగు దేశం పార్టీ నాయకులు చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమం ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెట్టు పల్లి గోపి డివిజన్ ఉపాధ్యక్షుడు సారిపల్లి శ్రీనివాస్ ఉప్పులూరి గోవిందరావు చినగోపి డివిజన్ బి సి సెల్ అధ్యక్షుడు దువ్వి పరమేశ్వరరావు డివిజన్ ప్రధాన కార్యదర్శి బోడేపూడి దొరబాబు డివిజన్ తెలుగు యువత అధ్యక్షుడు ఒమ్మి బాబూరావు స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలంటూ ప్రజలను బాదిన బాదుడు అంతా ఇంతా కాదు. నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలతో పేదవాడి పొట్టగొట్టింది. పన్నుల భారంతో అవస్థలు.

\- బడేటి చంటి, ఏలూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్

# 'మీ భవిష్యత్తు మా బాధ్యత' అంటూ ఇంటింటికి పర్యటన : జ్యోతుల నెహ్రూ

– సంవత్సర కాలం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పర్యటిస్తా.. ఇర్రిపాక నుండి శ్రీకారం



సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పటి వరకు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పర్యటిస్తానని జగ్గంపేట మండలం ఇర్రిపాక నుండి ఇంటింటికి జ్యోతుల నెహ్రూ 'మీ భవిష్యత్తు మా బాధ్యత' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వైసిపి రాక్షస పాలనలో ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకునేందుకు నియోజవర్గ ప్రజల భవిష్యత్తు నా బాధ్యత అంటూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటికి వెళ్లారు.ముందుగా ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలోనూ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి మీ జ్యోతుల నెహ్రూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం ప్రజలందరి కష్టసుఖాలు తెలుసుకునేందుకు మీ భవిష్యత్తు నా బాధ్యత అనే కార్యక్రమాన్ని తీసుకున్నానని గతంలో నేను అధికారంలో ఉండగా ఏ ఏ కార్యక్రమాలు చేశాను గత టిడిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న అన్ని వస్తువుల రేట్లు అదే విధంగా ఈ నాలుగు సంవత్సరాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలపై బాదినబాదుడు వంటి వాటిపై వాళ్లతో చర్చించి మేము ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని అందిస్తున్నామని రాబోయే ఎన్నికల్లో నాకు మళ్ళీ అవకాశం ఇవ్వండని కోరుచున్నానని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా సూర్యప్రకాశరావు, జ్యోతుల సత్యమూర్తి, జ్యోతుల నాగబాబు, జ్యోతుల ఈశ్వరరావు, పంతం సత్యనారాయణ, కోనేటి వెంకటేశ్వరరావు, జ్యోతుల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అచ్చన్న కుటుంబానికి న్యాయం జరగాలి : విఎస్ అమీర్‌బాబు



అచ్చన్నది ముమ్మాటికి హత్యేనని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వారి కుటుంబ సభ్యులు అచ్చన్న హత్య పైన అనుమానాలు ఉన్నాయని రీ పోస్టుమార్టం చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు డిమాండు చేశారు. కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో అమీర్ బాబు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ర్యాలీకి పోనివ్వకుండా తనను హౌస్ అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని వికృత చేష్టలు చేస్తున్నారని పశుసంవర్ధక శాఖలో డిడి డాక్టర్ అచ్చన్న దళితుడైనందుకు ఆయనను కిడ్నాప్ చేసి అన్నమయ్య జిల్లా రామాపురం గువ్వల చెరువు ఘాటు లోయలో ఆయన చనిపోవడం జరిగింది. మమ్మలను ఇలా వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల గొంతును నొక్కిందుకు పోలీసు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ఇలా అరెస్టులు చేయడం దారుణమని జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కాలం మనగడ సాధించలేదని తొందరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్న గౌరు చరితరెడ్డి



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కల్లూరు 28 వ వార్డ్ పందిపాడు గ్రామం లో రెండవ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ పర్యటించి వైసీపీ ప్రభుత్వం లో ఎలాంటి సమస్యలు ఎదుర్కుంటున్నారో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పందిపాడు గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కల్లూరు అర్బన్ నాయకులు కార్యకర్తలు వార్డ్ ఇంచార్జి లు మరియు టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## నీటి కష్టాలు పరిష్కరించకుండా మా నమ్మకం మా భవిష్యత్తు అనడం హాస్యాస్పదం : బాషా



గోనెగండ్ల మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో వేసవి ముంచుకొస్తున్న కొద్దీ నీటి కష్టాలు రోజు రోజుకు పెరుగుతుంటే ప్రజలు పడుతున్న నీటి కష్టాలను పరిష్కరించేది మరచిపోయి మా నమ్మకం మా భవిష్యత్తు అంటూ పోస్టర్లు అంటించడం హాస్యాస్పదంగా వుందని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా పేర్కొన్నారు. డిగ్రీలు చేతపట్టుకొని ఉద్యోగాలు లేవనే నమ్మకం నిరుద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడో కల్పించిందని, రెక్కల కష్టాన్ని నమ్ముకొని ఉన్నత చదువులను చదివించిన తల్లిదండ్రులకు అండగా వుండి ప్రశాంతమైన భవిష్యత్తు ఇవ్వలేని పట్టభద్రులు ఎందరో ఇప్పటికి పెద్దల కష్టంపైనే ఆధారపడి జీవిస్తుంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రం ఎవరికి నమ్మకం కలిగిస్తోందో ఎవరి తలరాతలు మార్చివేసి బంగారు భవిష్యత్తు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. పోస్టర్ల పేరుతో ప్రచార ఆర్భాటాలు చేసే ముందు ఒక్కసారి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసేలా కృషిచేయాలన్నారు. అప్పుడే నాయకులపై ప్రజలకు నిజమైన నమ్మకం కలిగి రాబోయే ఎన్నికల్లో ప్రజలే మంచి భవిష్యత్తు ఇస్తారన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలను నీటి కష్టాలు పట్టిపీడిస్తుందని చివరికి నీటి విషయంలో కూడా రాజకీయాలు చేయడం దారుణమన్నారు.

## రంపచోడవరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం.రంపచోడవరం మండలం. రంప పంచాయితీ, రంప గ్రామంలో మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు అధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం టీడీపీ ఇంఛార్జి.మాజీ ఎమ్మెల్యే.అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి వంతల రాజేశ్వరి గారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్.అరకు పార్లమెంట్ బీసీ నాయకులు.జనార్ధన్, నియోజకవర్గ మహిళ ఉపాధ్యక్షురాలు కారం శేశాయమ్మ.మండల తెలుగు యువత అధ్యక్షులు సిద్దా వెంకన్న దొర.యూనిట్ ఇంఛార్జి కుంజం బాపన్నదొర. సీనియర్ నాయకులు. మాజీ సర్పంచ్ కొమరం నాగన్నదొర, ఐటీడీపీ మడకం పండుదొర.బుచ్చిరాజు దొర.తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసి సెల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



భీమవరం జిల్లా , ఆచంట నియోజకవర్గం పెనుగొండ లో ఘనంగా తెలుగుయువత, బీసీ సెల్ ప్రమాణ స్వీకారం 5 వ తేదీన జరిగిన పెనుగొండ మండల బీసీ సెల్ మరియు పట్టణ తెలుగుయువత నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి పీతాని సత్యన్నారాయణ పెనుగొండ టౌన్ తెలుగుయువత, బీసీ నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/

తండ్రి శవం పక్కన పెట్టుకొని సంతకాల సేకరణ చేసిన అవకాశవాది జగన్ మోహన్ రెడ్డి. తనకున్న అవినీతి మరకను అందరికీ అంటించాలనే చిల్లర ప్రయత్నాలు చేస్తున్నాడు.
- జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే



# చంద్రబాబు సభను జయప్రదం చేద్దాం: గోపు సత్యనారాయణ పిలుపు



ఈ నెల 12న బుధవారం సాయంత్రం జరిగే చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి ప్రజలు, రైతులు కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మచిలీపట్నం పార్లమెంటరీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్ల పరిపాలనలో ప్రతి వర్గం ఆయన దాడికి బలవుతానే వస్తుందని, నిత్యవసర వస్తువులు ధరల పెరుగుదల, ఆర్టీసీ చార్జీలు, బస్ చార్జీలు పెంపుదల, అక్రమ ఇసుక రవాణా, ఇలా ప్రతిది పెంచుకుంటూ పోతూ ప్రతి వర్గాన్ని కొల్లగొడుతున్నారని అదేవిధంగా దేశానికి వెన్నుముక లాంటి రైతుల భవిష్యత్తును ఎటువంటి విద్యార్హత ఎటువంటి అనుభవం లేని ఆర్ బి కే కేంద్రాల ఉద్యోగస్తుల చేతుల్లో పెట్టి వారి భవిష్యత్తు మీద దెబ్బ కొట్టాడు, క్రిమిసంహారకమందుల రేట్లు మరియు ఎరువుల రేట్లు కూడా పెంచి రైతులు వ్యవసాయం చేయలేని దుస్థితి కల్పించారు అదేవిధంగా ఆక్వా రంగం చూస్తే ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో యూనిట్ చార్జి రెండు రూపాయలు ఇస్తే నాడు ఎన్నికల లబ్ధి కోసం 1.50 పై. లకు ఇస్తానని హామీ ఇచ్చి నేడు సర్ చార్జి తో సహా కలిపి రు.5.25 పైసలు పెంచి ఆక్వా రైతులు కూడా మోసం చేశారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జగన్మోహన్ రెడ్డి చేసిన అక్రమాలు పలికిన బూటకపు వాగ్దానాలను ప్రజలకు రైతులకు తెలియజేసేలా 12వ తేదీ సాయంత్రం హిందూ కాలేజ్ గ్రౌండ్స్ నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు కావున ఉమ్మడి కృష్ణాజిల్లా రైతులందరూ ఒకే తాటిపై నడిచి గత నాలుగేళ్ల రైతులకు జగన్ చేసిన అన్యాయాన్ని గుర్తు చేసుకొని పార్టీలకు అతీతంగా రైతులందరూ ఈ బహిరంగ సభలో పాల్గొన్నారని అయన అన్నారు.. ఈ కార్యక్రమంలో రాజులపాటి సత్యనారాయణ గారు,ఆళ్ల మాధవ్ గారు,బడే రమణా గారు,పామర్తి లక్ష్మణ్ గారు,వేముల శివాజీ గారు,తుమాటి బసవ శంకర్ గారు,పసుపులేటి నాగరాజు గారు,మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన శంఖారావంపై యరపతినేని సమావేశం



పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఈరోజు గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన గురజాల నియోజకవర్గంలోని ఎస్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా 20-04-2023, గురువారం మాచవరంలో జరిగే "గిరిజన శంఖారావం" కార్యక్రమం ఏర్పాట్ల గురించి ఎస్టీ నాయకులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ధారూ నాయక్, పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోట నాయక్, రంగా నాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి భూక్య బాలాజీ నాయక్, పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు భోజావత్ నరసింహా నాయక్, గురజాల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు కండెల అంజి, పిడుగురాళ్ళ పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, దాచేపల్లి మండల పార్టీ కన్వీనర్ బెల్లంకొండ చంద్రశేఖర్ (బద్రి), మాచవరం మండల పార్టీ కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడావత్ అంజీ నాయక్, పిడుగురాళ్ల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నేనావత్ లక్ష్మణ్ నాయక్, గురజాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ నాగేశ్వరరావు నాయక్, దాచేపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి వద్దు బ్రో అంటూ మహమ్మద్ నసీర్ అహ్మద్ నిరసన

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక గంజాయి, డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, ఫలితంగా యువత పెడదారిపడుతూ దాడులకు దిగడం బాధాకరమని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. "గంజాయి వద్దు బ్రో" అంటూ శనివారం గుంటూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని హిమని గాంధీ బొమ్మ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన విచ్చలవిడిగా గంజాయి దొరుకుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, ఇన్చార్జులు,అన్నీ డివిజన్ల కమిటీ కార్యవర్గంతో పాటు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నాలుగేళ్లలో లక్షల కోట్లు దోచేసిన అవినీతిపరుడు జగన్



తండ్రి శవం పక్కన పెట్టుకొని సంతకాల సేకరణ చేసిన అవకాశవాది జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. తనకున్న అవినీతి మరకను అందరికీ అంటించాలనే చిల్లర ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ ముఖ్యమంత్రి దేశంలోనే అత్యంత విశ్వసనీయత కలిగిన మార్గదర్శి పై అక్రమ కేసులు బనాయించి వేధించడం జగన్ దుర్మార్గపు పాలనకు నిదర్శనం. 1325 కోట్ల రూపాయల పన్ను చెల్లిస్తూ 18 కోట్ల రూపాయలతో సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్న సంస్థ మార్గదర్శి. ఆరు దశాబ్దాలుగా ఎన్నో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల నమ్మకాన్ని చూరగొని పని చేస్తున్న సంస్థ పై జగన్ రాజకీయ కక్ష సాధింపు హేయమైన చర్య అన్నారు.



## చంద్రబాబు బహిరంగ సభా వేదిక పరిశీలన

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కృష్ణాజిల్లాలో పర్యటనలో భాగంగా 12వ తారీఖున మచిలీపట్నం నియోజవర్గంలో హిందూ కాలేజీ గ్రౌండ్స్ లో జరగనున్న భారీ బహిరంగ సభ వేదికను సభా కార్యక్రమాలను పరిశీలించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులకు కొనకల నారాయణరావు, పోలీస్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులుకొల్లు రవీంద్ర, తను పార్టీ అధ్యక్షులు తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్రెపాటి గోపీచంద్, ఇలియాస్ పాషా, బత్తిన దాస్, పిప్పర్ల కాంతారావు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చే క్రమంలో వైసిపి ప్రభుత్వం విఫలమయ్యింది. అప్పటి చంద్రబాబు హయాంలో వేలాది టిడ్కో ఇళ్లను నిర్మించారు. కానీ ఇప్పటి ప్రభుత్వం వాటికి రంగులు అద్ది నామమాత్రంగా ఉంచారు.

– కందుల నారాయణ రెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే

# యువనేత పాదయాత్రను విజయవంతం చేయండి

– డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళంపాదయాత్ర షెడ్యూల్ విషయం పై ప్యాపిలిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ధర్మారం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై.నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ,ప్యాపిలి ఆర్.ఈ రాఘవేంద్ర ,ప్యాపిలి పట్టణ అధ్యక్షులు సుంకయ్య,ప్యాపిలి మండలం అధ్యక్షుల గండికోట రామసుబ్బయ్య , మెట్టుపల్లె సుదర్శన్ , వెంకటేష్ రెడ్డి , ఖాజా పీరా, డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొని నారా లోకేష్ చేపట్టిన



యువగళం పాదయాత్ర ని విజయవంతం చేయాలని కోరుచున్నామన్నారు.

## నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చూపించగలవా?

### ఎమ్మెల్సీ ఎన్ ఎమ్ డి ఫరూక్

నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చూపించగలవా జగన్ అంటూ నంద్యాల టిడ్కో ఇళ్లు చూపుతూ ఎమ్మెల్సీ ఫరూక్ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. 'దమ్ము' అని మాట్లాడే వైసీపీ నేతల 'దుమ్ము దులిపే' విధంగా తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధి చూపిస్తున్న టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చేసే మోసాల గురించి ప్రజలకు కూడా ఇప్పుడిప్పుడే అర్థం అవుతోందని పేర్కొన్నారు. మా ప్రభుత్వ హయాంలో పేదలకు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు నంద్యాలలో మేము నిర్మించిన వేలాది టిడ్కో ఇళ్లకు సజీవ సాక్ష్యం చూపించే ధైర్యం ఒక్క మాపార్టీకే ఉందని నంద్యాల ఎమ్మెల్యే మేము నిర్మించిన టిడ్కో ఇళ్లను రంగులు వేసుకున్నారే తప్ప



లబ్ధిదారులకు ఇవ్వడంలో విఫలమయ్యారని అదేక్రమంలో ఇక జగన్‌ను సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని సొంత కుటుంబ సభ్యులే జగన్ని నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్రాన్ని ముంచేసిన జగన్, ప్రజలకు భవిష్యత్ ఇస్తాడా? అని ఎద్దేవా చేశారు. చెత్త పాలన గురించి మీ ఇళ్లకు స్టిక్కర్లు అతికిస్తే పీకి పారేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం

మాచర్ల పట్టణంలో నలిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్, పార్టీ నాయకులపై,కార్యకర్తలపై అధికార పార్టీ అక్రమంగా పెట్టిన కేసుల గురించి చర్చించి నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయటం జరిగింది.

## 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

గుడివాడ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి 'ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని 13 వ తేదిన మా గుడివాడలో చేయడానికి నిర్ణయించడం జరిగినది. అందుకుగాను గుడివాడలోని 5వార్డు లోని ప్రతి కుటుంబాన్ని బొట్టు పెట్టి మరి రాష్ట్రానికి ఇదేమి ఖర్మ



కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి కుటుంబాన్ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ అధ్యక్షురాలు సుధారాణి, మాదల సునీత, బంటు రోజా ,వేమూరి సుజాత పాల్గొనడం జరిగింది.

## త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సోమిరెడ్డి



అల్లిపురం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి పలు విషయాలపై చర్చించిన తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చెంబేటి సుజాత, పార్లమెంట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గుంటమడుగు సుగుణమ్మ తదితరులు.

అనంతరం వీరికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భరోసానిస్తూ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.





వెలిగొండ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని , మార్కాపురం ను జిల్లాగా ప్రకటించాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మార్కాపురం టిడిపి ఇంచార్జి కందుల నారాయణరెడ్డి చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతు ప్రకటించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 110 కోట్లు వ్యయంతో రైతులందరికి హెచ్‌విడిఎస్ పథకం ద్వార రెండు మోటార్లు, ఒక 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదే.
>
> - గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ

# అధికార పార్టీకి గుండుమల తిప్పేస్వామి సెల్ఫీ ఛాలెంజ్



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా మన నవ్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అమరావతి రూపశిల్పి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పై ప్రస్తుత వైసిపి ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. కోడికొండ చెక్ పోస్ట్ నుండి సిరా వరకు నేషనల్ హైవే (జాతీయ రహదారి) తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామిదే. మడకశిర పట్టణ పరిధిలో చీపులేటి గ్రామంలో దగ్గర గార్మెంట్ ఫ్యాక్టరీ గత ప్రభుత్వం లో 100% పూర్తి అయింది మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేకంగా 3000 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కోసం గార్మెంట్ ఫ్యాక్టరీనిర్మించారు అది ఇంతవరకు ఈ ప్రభుత్వం ప్రారంభించలేదు. మడకశిర పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో పట్టణ సుందరికరణం కోసం కోట్ల ఖర్చు చేసి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి మధ్యలో బట్టర్ ఫ్లై లైట్లు లను వేసినారు పట్టణంలో మూడు రోడ్లు అవి పావగడ రోడ్డు. పెనుకొండ రోడ్డు.పట్టణంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినారు. పట్టణంలో మిగిలిన హిందూపురం రోడ్డు, మధుగిరి రోడ్డు, అమరపురం రోడ్డు ఈ ప్రభుత్వం వచ్చి 4సం. లు గడిచిన ఇంత వరకు ఒక్క కరెంటు స్తంభాలు కూడా ఏర్పాటు చేయలేదు, మడకశిర పట్టణం గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్సీ గారి ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఇండోర్ స్టేడియం నిర్మించారు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం దాన్ని కూడా ఇంత వరకు పూర్తి చేయలేకపోయింది. మడకశిర పట్టణంలో గత ప్రభుత్వం లో మంజూరైన రింగ్ రోడ్డు పనులు 40% పూర్తియింది ఈ. వైసీపీ ప్రభుత్వం వచ్చి దానిని కూడా క్యాన్సల్ చేసింది. మడకశిర కు హంద్రీనీవా నీటిని తెచ్చిన ఘనత మాన మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారు మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి గారిదే. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్క చెరువుకు కూడా నీటి ని విడుదల చేయలేదు. రొళ్ళ,అగలి గుడిబండ అమరాపురం మండలాల్లో ఉండే హంద్రీనీవా కాలువ పనులు ఒక్క కల్వర్టు కూడా నిర్మించలేదని అన్నారు.



సిరివెళ్ల పట్టణంలోని 14 వ వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని చేపట్టిన మాజీమంత్రి భూమా అఖిలప్రియ.

# రంజాన్ తోఫా పంపిణి



తానా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సయ్యద్ షా ఫహద్ ఎన్.టి.ఆర్ శత జయంతి సందర్భంగా నగరంలోని జి.బి ఫంక్షన్ హాల్, పూల బజారు నందు అనార్థులకు రంజాన్ తోఫాను పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యులుగా కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి కె.ఇ.ప్రభాకర్, కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి టి.జి.భరత్, కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి ఆకేపోగు ప్రభాకర్ గార్లు హాజరుకావడం జరిగింది. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు యస్.అబ్బాస్, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు గున్నా మార్క్ మొదలగు వారు పాల్గొన్నారు.



వెలుగోడు పట్టణం నీరుకట్టు వీధిలో శనివారం ఇదేం ఖర్మ మరియు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.

## అక్రమంగా గృహ నిర్భంధం



ఈరోజు కడప నగరంలోని పశు సంవర్ధక శాఖ డిడి డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అతని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని చెప్పి, కడప కోటిరెడ్డి సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని అనుకోవడం జరిగినది. ఈ ర్యాలీలో పాల్గొనకూడదని కడప నగర పోలీస్ వారు స్థానిక కడప తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవనీయులు వి ఎస్ అమీర్ బాబుని అన్యాయంగా అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసారు.



## యువగళంకు రైతుల సంఘీభావం

రైతు సదస్సుకు తరలి వెళ్ళిన దేశం పార్టీ నేతలు. ఉమ్మడి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రంలో రైతు సదస్సు యువగళం పాదయాత్ర భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమరాపురం మండల కేంద్రం నుంచి రెండు వాహనాల్లో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన రైతులు బయలుదేరారు. రైతులకు సంబంధించిన సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుతో చర్చించడం జరుగుతుందని మడకశిర నియోజక వర్గంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు వివరించనట్లు తెలిపారు బయలుదేరిన వారిలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి మండల కన్వీనర్ గణేష్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయ కుమార్. మండల్ టిడిపి ప్రధాన కార్యదర్శి జయరాం రాష్ట్ర బీసీ సెల్ సాధికారిక కమిటీ సభ్యుడు మంజునాథ్ రైతు సంఘం నాయకులు నాగోవనపల్లి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయం

చైతన్యరథం



ఏపిని మద్యం, గంజాయి, డ్రగ్స్ డెన్ గా చేస్తారా..? యువతను మత్తులో ముంచేస్తారా..? జాబ్ క్యాలెండర్ పేరిట మోసం చేస్తారా? పేదల జీవితాలతో చెలగాటమా..? 2024లో దీనికి తగ్గ శాస్తి తప్పదు జగన్...

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/

## దళిత అధికారులకు రక్షణ కరువైంది: శ్రీనివాస్ రెడ్డి



వైసిపి ప్రభుత్వంలో దళిత అధికారులకు రక్షణ కరువైందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడపలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒక జిల్లా స్థాయి అధికారి హత్యకు గురైతే పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. కనిపించకుండా పోయాడని ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించాల్సిన అధికారులు చేతులెత్తేశారన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన తెలిపేందుకు వెళ్లిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.

## 11న పాలకొల్లు నుంచి పాదయాత్ర



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని దళితులు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం కోసం 11వ తేదీ ఉదయం 8గం. ల నుండి పాలకొల్లు మండలం నుంచి సామాజిక చైతన్య పాదయాత్ర ప్రారంభమవుతుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ పాదయాత్ర లో ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సోదర సోదరీమణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

## యువతను మోసం చేసిన జగన్



యువతను ఉద్యోగాల పేరిట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మోసానికి పాల్పడిందంటూ చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి యువ మోర్చా అధ్యక్షుడు వరుణ్ శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షుడు వరుణ్ మాట్లాడుతూ పరిపాలన రాకముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ నిరుద్యోగులకు ఆశ చూపి ప్రభుత్వంలో వచ్చిన తర్వాత ఉద్యోగాలు ఇవ్వకుండా మత్తు పదార్థాలకు యువత బానిసలు అయ్యేలా వైసీపీ ప్రభుత్వం వ్యాపారం నిర్వహిస్తుందని, గంజాయి అక్రమ మద్యం, అవినీతి పాలనకు నిదర్శనగా నిలిచాయన్నారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## విలువలు కలిగిన నాయకుడు నారాయణస్వామి



రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకుడు నారాయణస్వామి అని తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ దివంగత యర్రా నారాయణ స్వామి సంతాప సభ నిర్వహించారు. తొలుత నారాయణస్వామి చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాజ్యసభ సభ్యునిగా నారాయణస్వామి పనిచేసి ఆ పదవులకు వన్నెతెచ్చారన్నారు. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు సజ్జివీసు కృష్ణమోహన్, కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్ దాసరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ఈ నెల 12 నుంచి జిల్లాలో పర్యటించనున్న చంద్రబాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గుడివాడలో సమావేశమై చర్చిస్తున్న నాయకులు రావి వెంకటేశ్వరరావు, మాగంటి బాబు, బూర గడ్డ వేదవ్యాస్, కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాగంటి బాబు తదితరులు

## బీసీ కళ్యాణ మండపంపై టిడిపి ఆందోళన



పిఠాపురంలో బీసీలకు టిడిపి ప్రభుత్వ హయాంలో కేటాయించిన కళ్యాణ మండపం స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. శనివారం పిఠాపురం పట్టణంలో టిడిపి కార్యాయలం నుండి కాకినాడ రోడ్డులోని గుట్ల వీధి వద్ద ఉన్న బీసీ కళ్యాణమండపం స్థలం వరకూ టిడిపి కార్యకర్తలు, బీసీ నాయకులతో కలిసి ఆయన మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలకు కేటాయించిన స్థలంపై ఇప్పటి వరకూ జరిగిన మొత్తం వ్యవహారాన్ని వర్మ మీడియాకు వెల్లడించారు. పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో ఆయన అనుచరులు గతంలోనే బీసీలకు కేటియించిన స్థలాన్ని కబ్జా చేసారని ఆరోపించారు. అప్పట్లో తాము అడ్డుకోవడంతో వెనుదిరిగారన్నారు. తాజాగా ఇప్పుడు అదే స్థలంలో ఆయన అనుచరులకు పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. బీసీ, ఓసీ కళ్యాణ మండపాల విషయంలో ఏమాత్రం అన్యాయం జరిగినా ఊరుకునేది లేదన్నారు. చంద్రబాబు హయాంలో అన్ని సామాజిక వర్గాలకు స్థలాలు కేటాయించారని, నిధులు వెచ్చించారని. కనీసం వాటిని ఖర్చు చేయడం మానేసి స్థలాలను లాక్కునే ప్రయత్నం చేయడం తగదన్నారు. నిరసన కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రెడ్డెం భాస్కరావు, కొరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, కొండేపూడి ప్రకాష్, బర్ల అప్పారావు, పిల్లి చిన్న, కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, కోళ్ల బంగారు బాబు పెద్ద సంఖ్యలో బీసీ, ఓసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల్ని మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



ఇంటి స్థలం ఇవ్వకుండానే ఇచ్చినట్లు వైసీపీ ప్రభుత్వం అసత్య ప్రచారాలతో ప్రజల్ని మోసం చేస్తుందని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం కోడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో కోడూరు మండలంలో నిర్వహిస్తున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా కరపత్రాలు వైసిపి నాయకులు పంచుతున్నారని తెలిపారు. జగన్ పాలనంతా మోసంతో నిండిపోయిందన్నారు. ఇస్మాయిల్ బిగ్ పేట గ్రామానికి చెందిన బండి లక్ష్మీకి ఇంటి స్థలం కేటాయిం చినట్లు, తద్వారా ప్రభుత్వం నుంచి రెండు లక్షల లబ్ధి చేకూరినట్లు కరపత్రంలో చూపించారని. కరపత్రంలో చూపిం చిన ఇంటి స్థలం ఎక్కడ ఉందో వెంటనే స్థానిక అధికారులు, వైసిపి నాయకులు చూపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోసపూరిత ప్రచారాలు మాని ప్రజల వద్దకు వాస్తవ నిరూపణతో వెళ్లాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి వైస్ ఛైర్మన్ కాగిత రామారావు, అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మద్దూరి కాంతారావు, కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు, బడే గాంధీ, మల్లాది ప్రసాద్, మేకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల పొత్తుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపక్షాల పొత్తుల గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రి జగన్‌కు లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఒకే భావజాలం కలిగిన రాజకీయ పార్టీలు పరిస్థితులను బట్టీ పొత్తులు పెట్టుకుంటాయని, అది తప్పు కాదన్నారు. భట్టిప్రోలులో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్షాలను సింగిల్‌గా 175 నియోజకవర్గాలలో విడి విడిగా పోటీ చేయాలని అంటున్న జగన్ కేంద్రంలో 543 నియోజకవర్గాలలో బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని భారతీయ జనతా పార్టీని ప్రశ్నించ గలడా అని ప్రశ్నించారు. రాజకీయాలలో ఎన్నికల వ్యూహాలు, పొత్తులు అనేది సహజమని, దానిని ప్రశ్నించే హక్కు మరొక రాజకీయ పార్టీకి ఉండదని ఆయన అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వం పట్ల ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను గుర్తించిన ముఖ్యమంత్రి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవాలని, తద్వారా జగన్ లబ్ధి పొందాలని ఈ విధమైన మాటలతో ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని సాయిబాబా అన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## సాగునీటిపై జగన్ సర్కార్ అలసత్వం

జల వివాదాల్లో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ ధోరణి. అస్తవ్యస్త విధానాలతో ముఖ్యంగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు వివాదాల సుడిగుండంలో చిక్కుకున్నాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సరికొత్త వ్యూహాలతో ఏపీ ఎదురుదెబ్బలు తింటూ గింగరాలు తిరుగుతున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తెలంగాణ ప్రభుత్వం నికర జలాలను కేటాయిస్తూ విడుదల చేసిన 246 జీవో ఇందుకు ప్రత్యక్ష తార్కారణంగా చెప్పుకోవాలి. వాస్తవంగా అయితే తెలంగాణ సాగునీటి పురోగతిని ఆంధ్రప్రదేశ్ తో ఏమాత్రం పోల్చలేము. ఈ రంగంలో ఆ రాష్ట్రం ఎంతో ముందు ఉందని చెప్పవచ్చు. తెలంగాణలో ఆ రంగంలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న ఇంజనీర్ల అసోసియేషన్ ఎప్పటికప్పుడు కేసీఆర్‌కు సలహాలు ఇస్తూ ఉంటుంది. వాటిని కేసీఆర్ కూడా ఎంతో శ్రద్ధగా అమలు చేస్తుంటారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కానీ ఆంధ్రప్రదేశ్ లో భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. చెప్పేందుకు ఎవరు సిద్ధంగా లేరు, అంతకంటే ముందు వినే పరిస్థితి లేదు. ఎంతోమంది సలహాదారులను నియమించు కొని ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సర్కార్ సాగునీటి రంగంలో ఎవరిని సలహాదారులుగా నియమించుకో లేదా ఉన్నా వారు చెప్పే సలహాలు ప్రభుత్వ పెద్దలు ఆలకిస్తున్నారో లేదో తెలియదు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక రాయలసీమ వాసుల్లో కొత్త ఆశలు చిగురించాయి. కెసిఆర్, జగన్ చెట్టాపట్టలేసుకొని వ్యవహారాల సాగిస్తున్నందున అంతర్రాష్ట్ర వివాదాలు సామరస్యంగా పరిష్కారం అవుతాయని అంతా భావించారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు జీవనాడి అయిన గుండ్రేవుల రిజర్వాయర్ పాటు సిద్ధేశ్వర అలుగు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతాయని ఆశించారు. రాజశేఖర్ రెడ్డి హయంలో టెండర్లు పిలిచి కుంటి నడక సాగించిన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన గాలేరు-నగరి రెండో దశ పథకానికి సంబంధించిన పలు టెండర్లు ఒక్క కలం పోటుతో రద్దయి మూడేళ్లు అవుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. బచావత్ ట్రిబ్యునల్ తన తీర్పులో మైనర్ ఇరిగేషన్ కింద తెలంగాణ ప్రాంతానికి 89.11 టీఎంసిలు, దిగువన ఉన్న ఏపీకి 22.17 టీఎంసీలు కేటాయించింది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తనకు కేటాయించిన నీటి నుంచి 45 టీఎంసీలు నికర జలాలను పాలమూరు-రంగారెడ్డి పథకానికి మళ్ళించింది. పోలవరం పనులు మొదలైనప్పటి నుంచి కృష్ణలో కలిసే 80 టీఎంసీల్లో ఎగువ భాగంలోని రాష్ట్రాలకు 35 టీఎంసీలు వాడుకోవాలని, మిగిలిన 45 టీఎంసీలు సాగర్ ఉన్న ఉమ్మడి ఏపీ వినియోగించుకోవాలని గోదావరి ట్రిబ్యునల్ తీర్పు చెప్పినందున రాష్ట్ర విభజన తర్వాత తమది ఎగువ రాష్ట్రమని, అందువల్ల మొత్తం 45 టీఎంసీల సాగునీరు తనకే దక్కాలంటూ వాటిని పాలమూరు రంగారెడ్డి పథకానికి నికరజలాలుగా మొత్తం టీఎంసిలు చూపించి తెలంగాణ డిపిఆర్ సమర్పించింది. ఇంత జరిగిన తర్వాత గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేల్కొనలేదు. అయితే తెలంగాణ కేటాయింపు చేసుకోవడం సరికాదని బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు మధ్యంతర దాఖలు చేసింది మార్చిలో జరిగిన ట్రిబ్యునల్ విచారణలో తాను మధ్యంతర అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెబుతూ నీటి కేటాయింపులు జరిగిపోయాయని, తన బాధ్యత కేవలం పంపిణీ పంపిణీ కాకుండా మిగిలి ఉన్న జనాలను కేటాయించడమేనని తేల్చి చెప్పేసరికి ఏపీ అధికారులు కళ్ళు తేలేశారు.

# జగన్ ది గురివింద పంథా!

సియం జగన్మోహన్ రెడ్డి తన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతూ అబద్ధాలకు తెగపడుతున్నాడు. అబద్దాలు చెప్పకుండా ఆయనకీ ఉనికిలేదు. అబద్ధాలు ఆగిపోతే జగన్ కి,ప్రభుత్వానికి శ్వాస ఆడదు. అబద్ధాలు,ఏడుపుల తో తప్ప ఒడుపుగా ఓట్లు రాబట్టిన చరిత్ర జగన్‌కి లేదు. మరో సారి రాజకీయ లబ్ధి పొందేందుకు జగన్ ఎంతటి నీచానికైనా దిగజారు తారు అనడానికి ఆయన ఆడిన అబద్ధం ఆడకుండా ఆడుతున్న అబద్ధాలే ఉదాహరణ. జగన్ చెబుతున్న అబద్దాలను అడ్డుకోకపోతే అధోగతే. నిజాలకు నిలువు పాతరేసి జనాన్ని దగా చేస్తున్న దగా పరిపాలన ప్రజలు గుర్తించాలి. రాష్ట్ర ప్రజలకు తాను ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, చేసిన ప్రమాణాలు పాటించకుండా, ప్రజల భవిష్యత్తును పట్టించు కోకుండా, తన భవిష్యత్తు చక్కదిద్దుకున్నజగన్ రెడ్డి నేడు ఆదర్శాలు వల్లిస్తూ, సూక్తిముక్తావళులు వినిపిస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని జగన్ తెగ ఆరాటపడు తున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరి పేట మండలం లింగంగుంట్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్న ప్రారంభించిన సభలో సియం జగన్ రెడ్డి స్వార్థమే పరమార్థంగా అబద్ధాలతో అభినయం ప్రదర్శిస్తూ తనకు ఆర్థిక బలం, మీడియా బలం, అంగ బలం లేదని,నేర చరిత్ర లేదని, అబద్ధాలు చెప్పడం రాదని ,మోసం చెయ్యడం తెలియదని.నక్క జిత్తులు తెలియవు అని.చెప్పింది చెయ్యడం మాత్రమే తెలుసునని పచ్చి అబద్దాలు చెప్పడం చూసిన ప్రజలు మరొక సారి అధికారం కొరకు జగన్ నగ్నంగా నాటకాలు ఆడుతున్న విషయం ప్రజలకు అర్థం అయింది. మీడియా బలం లేదన్నారు. సాక్షి పత్రిక. సాక్షి టీవీ ఎవరివి? టీవీ చానల్‌ను ప్రారంభించినప్పుడు ఇందిరా టెలివిజన్ లిమిటెడ్‌కు మొదట చైర్మన్ గా వున్నది ఎవరు ? ఇవికాక మీరు డబ్బులు ఇచ్చి పోషించే బాడుగ మీడియా, నీలి మీడియా వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానల్లకు లెక్కే లేదు. అయినా నాకు మీడియా బలం లేదని పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఆంధ్రజ్యోతి. ఈనాడు, టీవీ 5 ఈ మూడింటి విషం కక్కుతున్నారు అంటే, మిగిలిన మీడియా చానళ్లు, పత్రికలు తనకు అనుకూలంగా ఉన్నట్లేనని పరోక్షంగా అంగీకరించినట్లే కదా? తనకు సొంత మీడియా లేదని తాను కొలిచే దైవం పై ప్రమాణం చెయ్యగలరా? ఆర్థిక బలం లేదని ఎంత పేద అరుపులు అరుస్తున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఈ నాలుగేళ్ల అవినీతి అక్రమ సంపాదన కాక 2019 నాటికే రూ 370 కోట్ల ఆస్తులతో దేశం లోనే అత్యంత సంపన్నుడుగా సియం జగన్ రికార్డులకు ఎక్కారని ది ప్రింట్. ఇండియా టుడే వెల్లడించింది.ఇవికాక హైదరాబాద్,బెంగుళూరు,ఇడుపుల పాయలలో నిర్మించిన రాజప్రసాదాలు ఎన్నో వున్నాయి.అయినా తానూ పేద వాడిగా అభినయాలు ప్రదర్శిస్తున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో ఎన్నో రకాలుగా తెర వెనుక పెత్తనం వెలగబెట్టి రాష్ట్రాన్ని దివాలాతీయించిన ఆర్థిక నేరస్థుడు జగన్.అంతా ప్రజల కోసమేనంటూ నిష్టగా సాగిన అవినీతి యజ్ఞంలో కొల్లగొట్టబడిన ప్రజాధనాన్ని నిగ్గు తేల్చడానికి దర్యాప్తు సంస్థలు ఎంత శ్రమ పడ్డాయో రాష్ట్ర ప్రజలే కాదు దేశ ప్రజలందరూ చూశారు. రూ. 43 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు బొర్రే పెట్టినట్లు సిబిఐ నిగ్గు తేల్చి 11 ఛార్జిషీట్లు,ఈడీ 6 చార్జి షీట్లు వేసింది.అన్ని ఛార్జి షీట్లలోను 420 కింద కేసు నమోదు చేసి జగన్ రెడ్డిని మొదటి ముద్దాయిగా తేల్చింది. 16 నెలలు జైలు జీవితం గడిపి, బెయిల్ పై బయట ఉన్న వ్యక్తి నేర చరిత్ర లేదని చెప్పుకోవడం సిగ్గు చేటు,ఇప్పటివరకు రూ.3 వేల కోట్లు వరకు జగన్ ఆస్తులు ఈడీ అటాచ్ చేసింది.అయినా నేరచరిత్ర లేదని నీతులు, సుద్దులు చెప్పడం అంటే అంతకన్నా మరో మోసం లేదు.తనకి నేర చరిత్ర లేదని తనకి తాను కితాబు లిచ్చుకొంటే ప్రజలు ఏమన్నా అనుకుంటారో అన్నవిజ్ఞత ఆయనలో లేదు. తనకి తెలియవని చెప్పిన అంశాలన్నీ జగన్ రెడ్డికి తప్ప ప్రపంచంలో మరొకరికి తెలియవు. జగన్ ప్రజల్ని ఏదో విధంగా మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనం పొందడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. నటులు శోక సన్నివేశాల్లో గ్లిజరిన్ రాసుకొని కన్నీరు పెడుతుంటారు. కానీ జగన్ గ్లిజరిన్ అవసరం లేకుండానే రాజకీయాల్లో రక్తి కట్టిస్తున్నారు. అబద్ధాలతో ఎంతగా నటిస్తే రాజకీయం అంత పండుతుందని ఆయన ఆశ గా కనిపిస్తుంది. అట్లాగే అంగబలం లేదన్నారు.151 మంది ఎమ్మెల్యేలు,31 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, మండల స్థాయి నాయకులు,వందల మంది సలహాదారులు వీరంతా మీ అంగ బలం కాదా? ఎన్నికల్లో పొత్తులపై నేను ఆధారపడను. నన్ను ఎదుర్కొనలేక నక్క జిత్తులు, కుయుక్తులతో పొత్తులకు తోడేళ్లు సిద్ధమవుతున్నాయని. ప్రతిపక్షాలు, మీడియా లంచావతారాలు, గజదొంగలు, వయస్సు పెరిగినా బుద్ధి పెరగని క్రిమినల్స్ , సామాజిక అన్యాయం తప్ప న్యాయం తెలియని పరాన్న జీవులు అని,స్కామ్ లు తప్ప చంద్రబాబుకు స్కీమ్‌లు తెలియవు. అధికారంలో ఉండగా దోచుకో పంచుకో తినుకో అనేదే ఆయనకు తెలిసిన విద్య అంటూ విమర్శించారు. ఈ దేశంలో దోచుకో,పంచుకో,తినుకో అంశంపై తనకి కి తెలిసినంతగా మరొకరికి తెలియదని లక్షకోట్ల దోపిడీ ద్వారా జగన్ రుజువు చేశారు. అందులో ఆయనే సిద్ధహస్తుడు. ఎన్నికల్లో మీతో పొత్తు పెట్టుకోవడానికి ఎవ్వరు ముందుకు వస్తారు?బొక్కలు పడిన వైసిపి బోటు ఎక్కడానికి ఎవ్వరు సిద్ధంగా లేరు. తోడేళ్లు లాగా ఎవరు వ్యవహరించారో.తోడేళ్ళ పరిపాలన ఎవరిదో నాలుగేళ్లుగా ప్రజలు చూస్తున్నారు,అనుభవిస్తున్నారు. మోసం చెయ్యడం,నక్క జిత్తులు తెలియవు అన్నారు. నాలుగేళ్లుగా చేస్తున్నది అంతానక్కజిత్తులు, మోసమే. శ్యాండ్-మైన్-వైన్ -భూములు ఎవరు దోపిడీ చేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు.నాలుగేళ్ల నాడు దొక్కు కార్లకు గతి లేని వైసిపి నాయకులు విదేశాల్లో పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎలా ఎదిగారో జగన్ సమాధానం చెప్పాలి.బటన్ నొక్కుడు కార్యక్రమాల్లో నోటికి వచ్చినట్లు మాట్లాడటం తప్ప మీ నాలుగేళ్ల పరిపాలన లో మీరు ఏమి చేశారో చెప్పే ధైర్యం ఉందా? మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలు అయింది మాత్రం వాస్తవం. తిట్లతో బుకాయించాలని చూడవద్దు. అహంకార, అసమర్ధ, విధ్వంసక పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టిపోయింది. ఒంటి మిట్ట శ్రీరాముడి కళ్యాణానికి వెళ్ళడానికి కాలు బెణికిందని ఎగ్గొట్టి న జగన్ రెడ్డి పల్నాడు పర్యటనకు మాత్రం పరుగులు తీస్తూ వెళ్లారు. శ్రీరాముడి కళ్యాణానికి వెళ్లకుండా బాధ్యాతా రాహిత్యంగా వ్యవహరించి హిందువుల మనోభావాలను దెబ్బతీశారు.కాలు బెణికిందని నడవలేనని అబద్ధాలు చెప్పిన జగన్ రెడ్డి పల్నాడు సభలోగంట సేపు నిలబడి ప్రతిపక్షాన్ని,మీడియాను తిట్టి పోశారు. రూ 12 లక్షల కోట్ల అప్పులు చేసినా మీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయా?బడుగు, బలహీన వర్గాల్లో ఆర్థిక పరిపుష్టి పెంపొందించారా?ఆర్థిక అసమానతలు కొంత అయినా తగ్గించారా? ప్రజల జీవన ప్రమాణాలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వున్నది నిజంకాదా?మీ పాలనలో మేము బాగు పడ్డాం,మా జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పేవారు ఉన్నారా?



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ అన్నే మా భవిష్యత్తు అని ప్రజలు అనుకోవాలి కానీ, సంచులేసుకోని ఇంటికి స్టికర్ వేయడం ఏంటో అర్థం కావడం లేదు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి ఈ రాష్ట్రానికి భవిష్యత్తు అంటే ఎంత ఖర్మో ఆలోచించాలి. - వంగలపూడి అనిత



# రైతులను నట్టేటా ముంచిన జగన్: యనమల

రాష్ట్రంలో రైతులను జగన్ నట్టేటా ముంచారని శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ఆరోపించారు. సాగు తగ్గితే వ్యవసాయంలో వృద్ధి ఎలా పెరుగుతుందో జగన్ సమాధానం చెప్పాలన్నారు.
ఏటా 12 లక్షల టన్నుల మేర ఆహార ధాన్యాల దిగుబడులు పెరిగాయని రైతు భరోసా విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడడం ప్రజల్ని మోసం చేయడమే అన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో సాగు దిగుబడి తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ గ్రెయిన్స్ గురించి సీఎం మాట్లాడుతూ ఆహార ధాన్యాలు 4 సంవత్సరాల్లో సంవత్సరానికి 12 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి అయిందని తప్పుడు ప్రకటన చేశారన్నారు.
అగ్రికల్చర్ సెక్టారు ఈ నాలుగు సంవత్సరాల్లో ఇబ్బంది పడటమే కాకుండా కష్టాలు, నష్టాల్లో నడుస్తోందని, రైతుకి గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. రైతు వ్యవసాయం చేసుకునే పరిస్థితుల్లో లేకుండా చేశారని మండిపడ్డారు. ఖరీఫ్, రబీ క్రాప్ హాలిడేస్ కూడా ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి రైతుల మెప్పు పొందాలనే ఆలోచనతో 4 సంవత్సరాల్లో సంవత్సరానికి 12 లక్షల టన్నులు అధికంగా ఉత్పత్తి అయిందని తప్పుడు ప్రకటన



చేశారని దుయ్యబట్టారు. 2017-18లో ఉత్పత్తి 167 లక్షల టన్నులు ఉంది. 2019-20లో 185 లక్షల టన్నులు ఉంది. 2022-23 సంవత్సరంలో 169 లక్షల టన్నులు ఉందన్నారు. 2019-20లో 175 లక్షల టన్నులు ఉంది. 175 లక్షల టన్నుల నుంచి 169 లక్షల టన్నులకు పడిపోతే సీఎం పెరిగిందని చెప్పడంలో ఎంత యదార్థముందో మనకు అర్థమవుతోందన్నారు. వ్యవసాయ రంగ విషయంలో జగన్మోహన్ రెడ్డి నిజాలు మాట్లాడటంలేదని స్పష్టమవుతోందన్నారు. గ్రోత్ రేటు 2017-18లో 14.98 శాతం ఉంది. 2019-20లో 8.51 శాతం ఉంది. 2022-23లో 4.54 శాతం ఉంది. అగ్రికల్చర్ అలాయిడ్ గ్రోత్ 2018-19లో 14.98 శాతం ఉంటే ఉంటే 2022-23 సంవత్సరం వచ్చే నాటికి 4.54కు పడిపోయిందన్నారు. కాన్స్ట అండ్ ప్రైజెస్ లో ఇంత దారుణగా అగ్రికల్చర్ అలాయిడ్ గ్రోత్ పడిపోతే అగ్రికల్చర్ సెక్టార్ ఏ విధంగా పెరిగినట్లో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఏ పంటకు మద్దతు ధర దక్కడంలేదు. పంట నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ సరిగా ఇవ్వడంలేదు. వర్షాలు బాగా పడ్డాయిగానీ ప్రొడక్షన్ మాత్రం దెబ్బతింది. ప్రొడక్టివిటీ లేదు. పండిన ధాన్యానికి సరైన ధర లేదు. రైతులు పండించిన పంటను మిల్లర్లు, అధికారుల కలిసి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "మిల్లర్లు, అధికారులు రైతులతో ఇష్టమొచ్చినట్లు ఆడుకుంటున్నారు.
రైతు పూర్తిగా కష్టాల్లో మునిగిపోయాడు. ఈ విషయం గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టంగా తెలుస్తోంది. కొత్త కొత్త సిస్టమ్స్ పెట్టి రైతుల్ని నలిపేస్తున్నారు. ఇవి నేను చెప్పిన లెక్కలు కావు. సోషియో ఎకానమిక్ సర్వే లెక్కలు. ఆగ్రో ఎకానమి దెబ్బతినడంవల్ల దాదాపు 73 శాతం పాపులేషన్ లో ఆదాయాలు లేవు. రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. జగన్ చెప్పేవన్నీ సత్యదూరమైనవని తేటతెల్లమవుతోందని" ఆయన తెలిపారు.

# రూ.14వేల కోట్ల కుంభకోణానికి తెరలేపిన జగన్: పట్టాభి

విద్యుత్ శాఖలో రూ.14వేలకోట్ల కుంభకోణానికి జగన్ తెరలేపారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్‌కు బాగానచ్చిన పదం దోచుకో, పంచుకో, తినుకో అని. ఆ పదంపై ఆయనకు ఎందుకంత మోజా అని ఆలోచిస్తే ఆయన ఈనాలుగేళ్లలో చేసిన రకరకాల స్కాములు గుర్తొస్తాయని. ఆ క్రమంలోనే తానుచేసిన స్కాముల్ని ఇతరులపై రుద్దే ప్రయత్నంచేస్తున్నాడని, ప్రధానప్రతిపక్షంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాడని టీడీపీ జాతీయఅధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ...
"జగన్‌కు దోచుకో, పంచుకో, తినుకో అనే మాటలు ఊతపదాలుగా మారాయి. 4ఏళ్ల నుంచి చంద్రబాబుపై, టీడీపీపై, పసలేని ఆరోపణలుచేయడం తప్ప, చిన్నమరకకూడా జగన్ అంటించలేకపోయాడు. తవ్వుతున్నా.. తోడుతున్నా అంటూ ప్రజలకు కట్టుకథలు చెబుతున్నాడుగానీ, దేన్ని నిరూపించలేకపోయాడు. కానీ తెలుగుదేశం పక్షాన తాముమాత్రం జగన్ అవినీతిని, అతని ఎమ్మెల్యేల దోపిడీని ఆధారాలతో సహా బయటపెడుతున్నాం. యువగళం పాదయాత్రలో లోకేశ్ వైసీపీ ఎమ్మెల్యేల అవినీతి చిట్టాను, దోపిడీని ఆధారాలతో సహా బయటపెడుతున్నారు. జగన్ డీపీటీ స్కీమ్ (దోచుకో, పంచుకో, తినుకో)లో భాగంగా కొత్త కుంభకోణాన్ని తాము నేడు ప్రజలముందు ఉంచుతున్నాం.
విద్యుత్ శాఖలో జగన్ సరికొత్త డీపీటీ స్కీమ్. జగన్ సరికొత్త డీపీటీ స్కీమ్ విద్యుత్ శాఖకు సంబంధించింది. మీటర్లు బిగించే వ్యవహారం పేరుతో జగన్ ఎన్నివేలకోట్ల కుంభకోణానికి తెరలేపాడో ఇదివరకే పత్రికల్లో చూశాం. తనకు సంబంధించిన బినామీ కంపెనీలకి టెండరు కట్టబెట్టడం ద్వారా రూ.13 నుంచి రూ.14 వేలకోట్ల కుంభకోణానికి తెరలేపాడు. స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబం ధించిన మీటర్ల బిగింపువెనక దాగిఉన్న వేలకోట్ల కుంభకోణాన్ని నేడు ప్రజలముందు ఉంచుతున్నాం.
ఏపీ.ఎస్.పీ.డీ.సీ.ఎల్ కు సంబంధించి ఆర్. డీ.ఎస్.ఎస్ స్కీమ్ కింద (రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) ఈ మధ్యనే టెండర్లు పిలిచారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి మీటర్లబిగింపునకు సంబంధించి పిలిచిన టెండర్లలో ఏపీ.ఎస్.పీ.డీ.సీ.ఎల్ పరిధిలో రూ.4,592కోట్లను జగన్ తనకుచెందిన రెండు కంపెనీలకు



దోచిపెట్టాడు. వాటిలో జగన్ కు అతిప్రీతిపాత్రమైన కంపెనీ షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ. ఆ కంపెనీకి సగందోచిపెట్టి, తనకు అత్యంతసన్నిహితుడైన మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన మెస్సర్స్ రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సగం కట్టబెట్టాడు. విద్యుత్ టెండ ర్లతో కన్ స్ట్రక్షన్ కంపెనీకి ఏంటి సంబంధం?
మెస్సర్స్ రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇండియాప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమానులైన పొంగులేటి కుటుంబానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వ్యాపారలావాదేవీలున్నాయన్నది జగమెరిగి సత్యం. వైసీపీ మాజీఎంపీ శ్రీ నివాసరెడ్డి అనేకసందర్భాల్లో జగన్ కుటుంబం తనసొంత కుటుంబం అని బహిరంగంగానే చెప్పాడు. ఆయన కంపెనీని తీసుకొచ్చి, దానికి అనుభవం లేదని ఎన్.సీ.సీ కంపెనీని తోకలాగా తగిలించి, జాయింట్ వెంచర్ ఏర్పాటుచేసి, దానికి దోచిపెట్టారు. మరోకంపెనీ అయిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ జగన్ కజిన్ బ్రదర్ అయిన ఎంపీ వై.ఎస్.అవినాశ్ రెడ్డికి అనుంగు అనుచరుడైన విశ్వేశ్వర్ రెడ్డిది. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పనులకు సంబంధించి షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు కట్టబెట్టిన మొత్తం రూ.2535.66కోట్లు. ఏఏ జిల్లాలో ఆకంపెనీలకు ఎంతెంతదోచిపెట్టారో చూద్దాం. టెండర్ దక్కినతర్వాత నోటిఫికేషన్ ఆఫ్ అవార్డ్ ఆఫ్ కాంట్రాక్ట్ వారు షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కు సంబంధించి ఇచ్చిన లిఖితపూర్వ క డాక్యుమెంట్లో కడప, కర్నూలుజిల్లాలకు సంబంధించిన ఒకప్యాకేజీకి రూ.1098.85కోట్ల రూపాయలు, అవే జిల్లాల్లోని మరోప్యాకేజీకి రూ.243.35కోట్లు కలిపి రూ.1342.20కోట్ల టెండర్లు షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కు కట్టబెట్టినట్టు చెప్పారు. అనంతపురంజిల్లాలో ఒకప్యాకేజీకి సంబంధించి రూ.985.80కోట్లు, మరోప్యాకేజీకింద రూ.207.76కోట్లటెండర్లు కట్టబెట్టారు. మూడుజిల్లాల్లో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కు రూ.2,535.66కోట్లటెండర్లు దోచిపెట్టారు. టెండర్ దక్కినట్టు సదరుకంపెనీకి ఇచ్చిన లేఖలో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ ను, 'సోల్ బిడ్డర్' గా పేర్కొ న్నారు. అది ఎలా సాధ్యమైందో మంత్రి పెద్దిరెడ్డి జవాబుచెప్పాలి. " అని డిమాండ్ చేశారు.
విద్యుత్ టెండర్ల ముసుగులో తనబినామీ కంపెనీలకు జిల్లాలవారీగా ప్యాకేజీలుగా విభజించి పనులు కట్టబెట్టిన వైనంపై మంత్రిపెద్దిరెడ్డి నోరువిప్పాల్సిందేనని ఆయన అన్నారు. లేకపోతే జగన్ దోచుకో, పంచుకో, తినుకో అనే తన స్కీమ్ ను తూచాత ప్పకుండా అమలుచేశాడనే భావించాల్సి వస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఈ వ్యవహారం అంతాకూడా గప్ చుప్ గా సరిగ్గా ఎన్నికలకు 10నెలల ముందు జరిగేలా ప్రణాళికలు చేశారన్నారు. ఆ డబ్బుతో ఎన్నికల్లో ఓట్లు కొనడానికి ప్లాన్ చేశారన్నారు. ఎలాగోలా అవినీత సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలన్నదే జగన్ ఆలోచన. విద్యుత్ టెండర్ల ముసుగులో తన బినామీ కంపెనీలకు వేలకోట్లు దోచిపెట్టిన జగన్ దోచుకో, పంచుకో, తినుకో స్కీమ్ బాగోతంపై మంత్రిపెద్దిరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రూ.2535కోట్ల విలువైన టెండర్ సోల్ బిడ్డర్ అయిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు కట్టబెట్టినట్టు అవార్డ్ ఆఫ కాంట్రాక్ట్ లెటర్లో స్పష్టంగా పేర్కొన్నారు. అడ్డగోలుగా అలా ఎలాకట్టబెట్టారో కూడా పెద్దిరెడ్డిచెప్పాలన్నారు. ఏపీ.ఎస్.పీ.డీ.సీ.ఎల్ పరిధిలోనే రూ.4592 కోట్ల టెండర్లను జగన్ తన బినామీ కంపెనీలకు ధారాధత్తం చేస్తే, మొత్తంగా రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలో రూ.13 నుంచి రూ.14వేలకోట్ల టెండర్లు దోచిపెట్టినట్టు అర్థమవు తోందన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన కాంట్రాక్ట్‌ను రూ.35వేలకు కట్టబెట్టేందుకు జగన్ గతంలో సిద్ధమైతే, టీడీపీ ప్రశ్నించిందన్నారు.
ఇన్నివేలకోట్లు మింగేస్తూ, మరోపక్క ప్రజలంతా మానమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ జగన్ తోనే అనమని చెప్పడం, ఇళ్లకు తన బొమ్మతోకూడిన స్టిక్కర్లు అంటించమనడానికి ముఖ్యమంత్రికి నిజంగా సిగ్గుపడాలన్నారు. జగన్‌ను 5కోట్ల రాష్ట్ర ప్రజలు తమ నమ్మకం, భవిష్యత్‌గా కాకుండా, తమకు పట్టినం దరిద్రంగా భావిస్తున్నారన్న నిజాన్ని సీఎం ఎంత త్వరగా గ్రహిస్తే అంతమంచిదని తేల్చిచెప్పారు.



బిజెపిలో చేరిన మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డికి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తుంది. కేంద్ర హోంమంత్రితో భేటీ. దీంతో త్వరలో కేఎల్‌లో జరగనున్న ఎన్నికల్లో కిరణ్‌కు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

# పొరుగు బెదిరింపుల పట్ల 'నేవీ' గుర్తింపు



## స్టాండింగ్ కమిటీకి నేవీ ప్రతినిధి నివేదిక

భారత్‌కు చైనా, పాక్‌ల నుంచి ఎదురవుతున్న బెదిరింపులను భారత నభా సంఘం గుర్తించింది. చైనా కేవలం దశాబ్దంలో 250 నౌకలను నుంచి 350కి పైగా వృద్ధి చేసిందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి సమర్పించిన నేవీ ప్రతినిధి చెప్పారు. బీజింగ్ సహాయంతో ఇస్లామాబాద్ సముద్ర దళం 50% విస్తరిస్తుందని అంచనా. భారత నావికాదళం ప్రస్తుతం దాదాపు 130 నౌకలు. జలాంతర్గాముల బలాన్ని కలిగి ఉంది. 200-షిప్ నేవీని కలిగి ఉండాలనేది లక్ష్యం కాగా, ప్రస్తుత గమనాన్ని బట్టి 155-160 నౌకలు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, సెక్రటరీ, మిలిటరీ డిపార్ట్‌మెంట్ కలిగి ఉండే అవకాశం ఉంది. అఫైర్స్ జనరల్ అనిల్ చౌహాన్ రక్షణపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి సమర్పించిన నివేదికలో తెలిపారు. దాదాపు 355 నౌకలతో చైనా నౌకాదళం సంఖ్యాపరంగా ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళంగా ఎదిగింది. చైనా, పాకిస్తాన్‌ల నుంచి సాధ్యమయ్యే సమ్మిళిత ముప్పు, పాకిస్తాన్ నౌకాదళ విస్తరణలో మాజీ పాత్ర గురించి కమిటీ అంచనా వేసింది. 'ఈ రోజు భారత నావికాదళం బలం దాదాపు 131 నౌకలు, దాదాపు 200 నౌకలతో నేవీని నిర్మించాలనేది మా ప్రణాళిక. కానీ ఇప్పుడు మనం వెళుతున్న మార్గంలో 155-160 మధ్య చేరుకుంటాము. సంఖ్యల పరంగా, అవి చాలా తక్కువ. అయితే, ఈ సమస్యలు భౌగోళికంపై ఆధారపడి ఉంటాయి కాబట్టి కొన్ని అంశాలను గుర్తుంచుకోవాలి..." అని జనరల్ చౌహాన్ నివేదికలో పేర్కొన్నారు. భారత నౌకాదళం నౌకాదళాన్ని బలోపేతం చేయడానికి 24 జలాంతర్గాములను ప్లాన్ చేసింది. ఇటీవల ముగిసిన పార్లమెంట్ సెషన్‌లో సమర్పించిన స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం, 4-5 సంవత్సరాల్లో చైనా నావికాదళం దాదాపు 555 నౌకల బలాన్ని కలిగి ఉంటుందని జనరల్ చౌహాన్ చెప్పారు. చైనా లేదా పాకిస్తాన్ పేరు నేరుగా ప్రస్తావించలేదు. భారత నౌకాదళంలో ప్రస్తుతం 143 విమానాలు, 130 హెలికాప్టర్లున్నాయి.

అదనంగా 43 నౌకలు, జలాంతర్గాములు వివిధ షిప్‌యార్డ్‌ల్లో నిర్మాణంలో ఉన్నాయి. అయితే 51 నౌకలు, ఆరు జలాంతర్గాములు, 111 నావల్ యుటిలిటీ హెలికాప్టర్ల స్వదేశీ నిర్మాణానికి ప్రాథమిక ఆమోదం ఉంది. దీర్ఘకాలిక ఇంటిగ్రేటెడ్ పెర్స్పెక్టివ్ ప్లాన్ 2012-లో ప్రకటించిన విధంగా, వివిధ రకాల విమానాల కోసం అవసరమైన ఆస్తుల సంఖ్యను భారత నావికాదళం ఊహించిన పనులు, మిషన్లు, అందుబాటులో ఉన్న ఉపరితల ఆస్తులు, ఆసక్తి ఉన్న ప్రాంతాలు; ఇతర అంశాల ఆధారంగా లెక్కిస్తారు. 'అయితే, నిఘా, రవాణా కోసం విమానాలు, హెలికాప్టర్ల కొరత ఉంది. ఇది ప్రగతిశీల సేకరణ ద్వారా తగ్గిస్తున్నారని నివేదిక పేర్కొంది.

## వచ్చేవారం ఢిల్లీకి ఉక్రెయిన్ మంత్రి రాక

వచ్చే వారం ఉక్రెయిన్ సీనియర్ మంత్రి భారత్‌లో పర్యటించనున్నారు. గత యేడాది నుంచి కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ మంత్రి భారత్‌కు రావడం ఇదే ప్రథమం. విదేశాంగ వ్యవహారాల మొదటి ఉప మంత్రి ఎమిన్ ఝపరోవా సోమవారం ఢిల్లీకి చేరుకుని, మీడియా, థింక్ ట్యాంక్‌లతో మంత్రిత్వ శాఖల మధ్య చర్చలు జరపాలని భావిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కీవ్‌ను సందర్శించాలని ఆహ్వానించే అవకాశం ఉంది. తుది ఏర్పాట్లపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని దౌత్య వర్గాలు తెలిపాయి. అయితే భారతదేశంలో ఉక్రెయిన్‌కు మద్దతునిచ్చే ఉద్దేశంతో రాజధానిలో ఉక్రెయిన్ యుద్ధ సమయంలో దెబ్బతిన్న విద్యుత్ మౌలిక సదుపాయాలను సరిచేయడానికి ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, ఇంధన పరికరాలతో సహా మరింత మానవతా సహాయం కోసం భారతదేశాన్ని అభ్యర్థించింది. రెండు వైపులా కూడా అలాంటి మద్దతును అందించడం గురించి చర్చించాలని భావిస్తున్నారు.

## జేపిసికి పూర్తిగా వ్యతిరేకం కాదు : పవార్



అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) విచారణకు తాను పూర్తిగా వ్యతిరేకం కాదని, అయితే సుప్రీంకోర్టు కమిటీ మరింత ఉపయోగకరంగా, ప్రభావవంతంగా ఉంటుందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షుడు శరద్ పవార్ శనివారం అన్నారు. జేపీసీకి 21 మంది సభ్యులుంటే 15 మంది అధికార పక్షం, ఆరుగురు ప్రతిపక్షం నుంచి పార్లమెంట్‌లో సంఖ్యాబలం ఉన్నందున ప్యానెల్‌పై సందేహాలు తలెత్తుతాయని పవార్ విలేకరులతో అన్నారు. నిర్దిష్ట కాలవ్యవధిలో నివేదికను సమర్పించే దిశలో రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తులతో కూడిన ప్యానెల్‌ను నియమించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని ఆయన చెప్పారు.

## 20న హుగ్లీ టిఎంసీపై మమతా స్కాన్



ఇద్దరు నేతలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన తర్వాత జిల్లాలో పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవడానికి మమతా బెనర్జీ ఏప్రిల్ 20న కోల్‌కతాలో హుగ్లీ నుంచి తృణమూల్ కాంగ్రెస్ ఆఫీస్ బేరర్లను కలిసే అవకాశం ఉంది. "మార్చి 24న కాళీఘాట్ కార్యాలయంలో ఆమె బీర్భూమ్ నాయకులతో సమావేశం తర్వాత ఇది ఆమె రెండో సమావేశం అవుతుంది. టీఎంసీ గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న హుగ్లీలో సంస్థలో లోపాలున్నట్లు నివేదికల మధ్య ఈ సమావేశం ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. ఆమె బాధ్యతలు అప్పగించవచ్చు, జిల్లాలోని కొంతమంది సీనియర్ నాయకులు .హుగ్లీకి ప్రత్యేక పరిశీలకుడిని నియమిస్తా"రని అన్నారు.

## చట్టం మానవత్వ స్పర్శతో ఉండాలి : జస్టిస్ చంద్రచూడ్



చట్టం ప్రజలందరి ప్రయోజనాల కోసం మానవత్వంతో కూడిన స్పర్శను కలిగి ఉండాలని, సమస్యల మూలాలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సున్నితత్వంతో ఉపయోగించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ అన్నారు. చట్టం అమలు చేయాలని కోరుతున్న సంఘాల వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని ఇక్కడ గౌహతి హైకోర్టు ప్లాటినం జూబ్లీ వేడుక ల్లో జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. చట్టాన్ని తెలివిగా అన్వయించి, అన్వయించినప్పుడు, ప్రజలకు సామాజిక నిర్మాణంపై విశ్వాసం ఉంటుంది.అది న్యాయం సాక్షాత్కారానికి ఒక ముందడుగని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థ చట్టబద్ధత ప్రజల నుంచి ఆజ్ఞాపించే విశ్వాసంలో ఉంది. వారు న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ఆధారపడి ఉంటారు. ఆపదలో ఉన్న పౌరులకు న్యాయవ్యవస్థ మొదటి, చివరి ప్రావృత అనే ఒకే ఒక ముఖ్యమైన అంశం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిర్ణయించ బడుతుందని ఆయన అన్నారు.

## దేశ రాజధానిలో ఘోర అగ్ని ప్రమాదం

దేశ రాజధాని ఢిల్లీలోని తిక్రీ పీవీసీ మార్కెట్‌లోని ఓ ప్లాస్టిక్ గోడౌన్‌లో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే 25 ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. బలమైన గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయని డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ ఎస్కే దువా తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టంపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని చెప్పారు. కాగా దీనికి ముందు ఢిల్లీలోని బజ్వాసన్‌కు చెందిన సమల్కాలో ఉన్న గోడౌన్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ప్యాకేజింగ్‌కు సంబంధించిన వస్తువులు దగ్ధమయ్యాయి. ఆరు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ఎలాంటి నష్టం జరగలేదని స్థానిక స్టేషన్ ఇన్‌ఛార్జి తెలిపారు.

## దేశంలో13 నుంచి వడగాల్పులు

ఈ నెల 13 నుంవాచి వాయువ్య, తూర్పు దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా 2-3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉంది. ఉత్తర ద్వీపకల్పం, అనుకుని ఉన్న మధ్య దేశం అంతర్గత భాగా లు సాధారణం కంటే తక్కువగా ఉంటా యి. అదనంగా, మహారాష్ట్రలో రాబోయే మూడు రోజుల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

"2014లోని ఉక్రెయిన్ తీర్మానానికి అమెరికా మద్దతివ్వడమే ప్రస్తుత సంక్షోభానికి దారితీసింది" అని పుతిన్ వ్యాఖ్యానించారు. ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడున్నవారెవరూ చప్పట్లు కొట్టలేదు. చప్పట్ల కోసం కొంతసేపు నవ్వుతూ ఎదురుచూసినప్పటికీ రాయబారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.



# తైవాన్‌పై చైనా మేఘాలు

**యుద్ధనౌకలు, విమానాల మోహరింపు, అమెరికాలోని తైవాన్ రాయబారిపై చైనా ఆంక్షలు, ఉద్రిక్తతలు పెంచుతున్న చైనా కవ్వింపు చర్యలు**

చైనా రెండో రోజు తైవాన్ సమీపంలో యుద్ధనౌకలు, విమానాలు మోహరించింది. దీంతో స్వీయ పాలిత ద్వీప అధ్యక్షుడు త్సాయ్ ఇంగ్-వెన్, యుఎస్ హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ మధ్య ఈ వారం జరిగిన సమావేశంపై బీజింగ్ ఆగ్రహం వ్యక్తంచేయడంతో తైవాన్ పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. మూడు చైనా యుద్ధనౌకలు ద్వీపం చుట్టుపక్కల ఉన్న నీటిలో ప్రయాణించాయి. ఇది చైనా తనదేనని పేర్కొంది, అయితే ఒక ఫైటర్ జెట్, యాంటీ సబ్‌మెరైన్ హెలికాప్టర్ కూడా ద్వీపం ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌ను దాటినట్లు తైవాన్ జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. త్సాయ్ పర్యటనతో ఆగ్రహించిన చైనా, అమెరికా రాయబారిపై చైనా ఆంక్షలు విధించింది. పెరుగుతున్న ఉద్రిక్తత మధ్య తైవాన్ సమీపంలో చైనా విమాన వాహక నౌక కసరత్తు చేస్తోంది. చైనా ఒత్తిడి



ఉన్నప్పటికీ యుఎస్ స్పీకర్ మెక్‌కార్తీ తైవాన్‌కు చెందిన త్సాయ్‌ను కలిశారు. ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు గౌ మళ్లీ తైవాన్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నారు. బుధవారం, చైనా షాన్‌డాంగ్ విమాన వాహక నౌక తైవాన్ ఆగ్నేయ జలాల గుండా పశ్చిమ పసిఫిక్‌కు వెళుతున్నట్లు గుర్తించారు. త్సాయ్ లాస్ ఏంజిల్స్‌లో మెక్‌కార్తీని కలుసుకోవడానికి గంటల ముందు బీజింగ్ పదేపదే హెచ్చరికలు పంపింది. సమావేశానవస్తంతరం తైవాన్‌ను తీవ్రస్వరంతో మందలించింది. గత ఆగస్టులో, మెక్‌కార్తీ పూర్వీకుడు నాన్సీ పెలోసి ద్వీపాన్ని సందర్శించినప్పుడు చైనా అతిపెద్ద బల ప్రదర్శనలో తైవాన్ చుట్టూ ఉన్న జలాలు, ఆకాశంలోకి యుద్ధనౌకలు, క్షిపణులు, ఫైటర్ జెట్లను మోహరించింది. యుఎస్‌లో మూడో అత్యంత సీనియర్ రాజకీయవేత్త అయిన మెక్‌కార్తీ కూడా తైవాన్‌కు వెళ్లాలని అనుకున్నారు. కానీ చివరికి కాలిఫోర్నియాలో త్సాయ్‌ని కలవాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం, బీజింగ్ అమెరికాలోని తైవాన్ రాయబారి హ్సియావో బి-ఖిమ్‌తో పాటు ఆమె కుటుంబం, ఆమెకు సంబంధాలు కలిగి ఉన్న ఏవైనా కంపెనీలపై ఆంక్షలు కఠినతరం చేస్తున్నట్లు ప్రకటించింది.

## జాతుల ఘర్షణలో 8 మంది మృతి

ఢాకా - బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ హిల్స్‌లోని మారుమూల పట్టణంలో రెండు గిరిజన తిరుగుబాటు గ్రూపుల మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం ఎనిమిది మంది మరణించారని పోలీసులు శుక్రవారం తెలిపారు. కొత్తగా ఏర్పాటైన తిరుగుబాటు గ్రూపు కుకి-చిన్ నేషనల్ ఫ్రంట్ (కెఎన్ఎఫ్)పై భద్రతా దళాలు అణిచివేత ప్రారంభించినప్పుడు అక్టోబర్ నుంచి పర్యాటకులకు మూసివేయబడిన పట్టణం రోవ్‌వాగ్చారి సమీపంలో వాగ్వివాదం జరిగింది. ఈ ఆపరేషన్ వందలాది మంది గిరిజన ప్రజలను స్థానభ్రంశం చేసింది. కొంతమంది సరిహద్దు దాటడానికి, ఈశాన్య భారతదేశంలోని మారుమూలలో ఆశ్రయం పొందేందుకు రోజుల తరబడి నడిచారు. రెండు ప్రత్యర్థి సాయుధ గ్రూపులు గురువారం రాత్రి ఘర్షణ పడ్డాయని, శుక్రవారం ఉదయం ఎనిమిది మంది గిరిజనుల మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారని స్థానిక పోలీసు చీఫ్ తారికుల్ ఇస్లాం తెలిపారు. వారు యునైటెడ్ పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ చీలిక వర్గం వీరిని కాల్చి చంపిందని ఆయన తెలిపారు. గత నెలలో బంగ్లాదేశ్ సైన్యం ఒక సైనికుణ్ణి కె.ఎన్ఎఫ్ చంపిందని, మరొకరిని గాయపరిచిందని సైన్యం ఆరోపించింది.

## ఇజ్రాయెల్ సైనిక సమీకరణ

జెరూసలేం - వెస్ట్ బ్యాంక్ టెల్ అవీవ్‌లో వేర్వేరు దాడుల్లో ముగ్గురు వ్యక్తులు మరణించడంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పోలీసు, ఆర్మీ రిజర్వ్‌లను సమీకరించారు. జెరూసలేం అల్-అక్సా మసీదు లోపల ఇజ్రాయెల్ పోలీసులు పాలస్తీనియన్లతో ఘర్షణ పడినప్పటి నుంచి హింస పెరిగింది. ఇజ్రాయెల్ గాజా, లెబనాన్ రెండింటిపై బాంబు దాడి చేసింది. యూదుల



పాస్ ఓవర్, ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా తాజా ఉద్రిక్తతలకు కారణం.

## 'సమగ్ర' యాంటీ టెర్రర్ ఆపరేషన్ కోసం పాక్ నిర్ణయం

ఇస్లామాబాద్ - దేశం నుండి అన్ని రకాల ఉగ్రవాద శాపాన్ని నిర్మూలించడానికి "సమగ్ర కార్యాచరణ" ప్రారంభించాలని పాకిస్థాన్ జాతీయ భద్రతా మండలి (ఎన్ఎస్‌సి) నిర్ణయించింది.



ఎన్ఎస్‌సి 41వ సమావేశం ప్రధాన మంత్రి షెహబాజ్ అధ్యక్షతన, క్యాబినెట్ మంత్రులు, ముఖ్యమంత్రులు, సర్వీస్ చీఫ్‌లు, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు, ఇతర కీలకమైన సివిల్, మిలిటరీ అధికారులతో జరిగింది. పెషావర్ పోలీస్ లైన్స్‌లో ఉగ్రవాదుల దాడి తర్వాత ఏర్పాటు చేసిన మునుపటి సమావేశానికి కొనసాగింపుగా శుక్రవారం ఎన్ఎస్‌సి సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి విడుదలైన పత్రికా ప్రకటన పేర్కొంది.

## అమెరికా జర్నలిస్ట్ గూఢచర్యం : రష్యా

మాస్కో - అమెరికా జర్నలిస్టు ఇవాన్ గెర్ష్‌కోవిచ్‌పై మాస్కో గూఢచర్యం అభియోగాలు మోపింది. వాల్ స్ట్రీట్ జర్నల్ కరస్పాండెంట్ రష్యాలో అరెస్టయ్యాడు, అక్కడ అతను జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు.అయితే తనపై వచ్చిన అన్ని ఆరోపణలను అతను ఖండించాడు. ఈ అరెస్టు వాషింగ్టన్‌లోని మీడియా సంస్థలు, హక్కుల సంఘాలు, ప్రభుత్వ అధికారుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇంకా, అమెరికా ప్రభుత్వం కూడా అరెస్టును ఖండించింది, అతనిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

## బహుళజాతి యుద్ధ గేమ్ ఓరియన్‌లో భారత రాఫెల్



పారిస్ - నాటో, ఇతర మిత్రదేశాలతో ఫ్రాన్స్ నిర్వహించే బహుళజాతి యుద్ధ గేమ్ ఓరియన్‌లో భారత రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నాయి. భారత వైమానిక దళం వెస్టర్న్ ఎయిర్ కమాండ్ భాగస్వామ్యంతో ఏప్రిల్ నుంచి మే వరకు వ్యాయామాలు ప్లాన్ చేయబడ్డాయి. రష్యా-ఉక్రెయిన్ వివాదం నేపథ్యంలో యుఎస్.తో పాటు యుకె ఆర్మీ,నేవీ, వైమానిక దళంతో కూడిన అతిపెద్ద బహుళజాతి కసరత్తును ఫ్రాన్స్ నిర్వహిస్తోంది.

## బైసాఖి కోసం భారతీయ సిక్కులకు పాక్ 2,856 వీసాలు

ఇస్లామాబాద్ - న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఏప్రిల్ 9-18 వరకు పాకిస్థాన్‌లో బైసాఖి వేడుకల కోసం భారతదేశం నుంచి సిక్కు యాత్రికులకు 2,856 వీసాలను జారీ చేసింది. యాత్రికులు డేరా సాహిబ్, పంజా సాహిబ్, నంకనా సాహిబ్, కర్తార్‌పూర్ సాహిబ్ సహా అనేక గురుద్వారాలను సందర్శిస్తారు. ఈ చర్య రెండు దేశాల మధ్య మతపరమైన పుణ్యక్షేత్రాల సందర్శనలపై ద్వైపాక్షిక ప్రోటోకాల్‌ను పూర్తిగా అమలు చేయడానికి పాకిస్థాన్ నిబద్ధతకు అనుగుణంగా ఉంది.

## అబార్షన్ పిల్‌కు ప్రభుత్వ అనుమతి సస్పెన్షన్

అబార్షన్ పిల్, మైఫెప్రిస్టోన్ ఆమోదాన్ని టెక్సాస్ ఫెడరల్ జడ్జి తాత్కాలికంగా నిలిపివేశారు, ఇది యుఎస్‌లో ఏటా అర మిలియన్లకు పైగా అబార్షన్లు నమోదవుతాయి. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌పై కేసు అబార్షన్‌పై సంపూర్ణ నిషేధం లక్ష్యంగా అబార్షన్ వ్యతిరేక గ్రూపుల సంకీర్ణం ద్వారా వచ్చింది. న్యాయమూర్తి ఫెడరల్ అధికారులకు అప్పీల్ చేయడానికి సమయం ఇవ్వడానికి వారం రోజుల విరామం ఇచ్చారు.

## ఉద్యోగాల కోతపై గూగుల్ ఉద్యోగుల వాకౌట్




లండన్ - లండన్‌లోని గూగుల్ ఉద్యోగులు భారీ తొలగింపులు, యూనియన్ ప్రాతినిధ్యం లేకపోవడంపై వాకౌట్ చేశారు. కార్మికులను గౌరవంగా చూడాలని కంపెనీకి పిలుపునిచ్చారు. వందలాది మంది ఉద్యోగులను తొలగించే ముందు ఉన్న ట్రేడ్ యూనియన్ ఆందోళనలను పట్టించుకోలేదని పేర్కొంది. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ దాని ప్రపంచ శ్రామిక శక్తిలో దాదాపు 6% మందిని ప్రభావితం చేసే తొలగింపులను ప్రకటించింది.

# పర్యాటకం.. సంస్కృతి



టూర్లకు వెళ్లేవారు స్మార్ట్‌గా ప్యాక్ చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజీ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగా అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.





పట్టణాలు, నగరాలకు దూరంగా రెండు పర్వత శ్రేణుల గుండా ఒక నది నిశ్శబ్దంగా ప్రవహిస్తుంటుంది. అది ఇరుకైన లోయలో ప్రవహిస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను ఆవిష్కరిస్తుంది. దానిపేరే చంబల్ నది. ఈ ప్రదేశాన్ని చంబల్ నది గార్జ్ అని కూడా పిలుస్తారు. ఈ చంబల్ నది జార్జ్ భారతదేశంలోని మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. వింధ్య, సాత్పురా పర్వత శ్రేణుల్లో ఇరుకైన కొండగట్టుల గుండా ప్రవహిస్తుంటుంది. అలాగే ఈ లోయ మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య సహజసిద్ధమైన సరిహద్దును ఏర్పాటు చేసింది. అలాంటి అరుదైన చంబల్ నది గురించి మనం ఇక్కడ తెలుసుకుందాం. చంబల్ నది జార్జ్ మధ్యప్రదేశ్‌లో అతి తక్కువగా సందర్శించే ప్రదేశాల్లో ఒకటి. దీంతో ఈ ప్రదేశంలోని అందాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి.

# చంబల్ అందాలు చూడతరమా..!

ఈ ప్రాంతం కేవలం పిక్చర్-పర్ఫెక్ట్ అని చెప్పడమే కాకుండా మధ్య ప్రదేశ్‌లో తప్పక సందర్శించాల్సిన గమ్యస్థానాల్లో దాగిన రత్నం అని చెప్పొచ్చు. అక్కడ ప్రకృతి సహజసిద్ధమైన అందాలు, అంతరించిపోతున్న వన్యప్రాణులు, అరుదైన వృక్ష సంపద, సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. అలా ఈ చంబల్ నది లోయ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుందనడంలో సందేహం లేదు.



ఇంత పర్యాటక అద్భుతాలున్నా ఈ చంబల్ నది లోయ మధ్యప్రదేశ్‌లోని ఇతర జాతీయ ఉద్యానవనాలు, వారసత్వ ప్రదేశాల మాదిరి అంతగా ప్రసిద్ధి చెందలేదు. కాకపోతే ఇదో మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్‌గా, సాహస ప్రియులు ఇష్టమపడే గమ్యస్థానంగా నిలుస్తుంది. అక్కడ రివర్ రాఫ్టింగ్, కయాకింగ్, క్యాంపింగ్ వంటి సాహస కార్యకలాపాలు చేసే అవకాశం కూడా ఉంది.





## పర్యాటకులను ఆకర్షించే జంతుజాలం

నిటారుగా ఉన్న కొండలు, రాతి నిర్మాణాల మధ్య సన్నని వాగులా ప్రవహించే నది పర్యాటకులకు అద్భుతమైన ప్రకృతి దృశ్యాలను అందిస్తుంది. అలాగే అక్కడ ఘరియల్ మొసలి, గంగాటిక్ డాల్ఫిన్, భారతీయ స్కిమ్మర్ పక్షి వంటి అనేక అంతరించిపోతున్న జంతు జాలాన్ని చూడొచ్చు. అలాగే అక్కడి పరిసరాలు అనేక రకాల వృక్ష జాలాన్ని కలిగి ఉన్నాయి. మరోవైపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ఈ చంబల్ నది లోయ కలిగి ఉంది. అక్కడ అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక ఆకర్షణల్లో ఒకటి గరాడియా మహాదేవ్ ఆలయం తప్పక చూడాల్సిందేనని చెప్పాలి. ఈ ఆలయం నుండి చంబల్ నది, ఆ కొండగట్టుల అందాలు కళ్లకు నేత్రానందాన్ని కలిగిస్తాయి. వీటితో పాటు 16వ శతాబ్దానికి చెందిన చంబల్ కోట కూడా ఈ ప్రాంతంలో మరో ప్రధాన ఆకర్షణ.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

అగ్ర కథానాయిక నయనతార రైలులో ప్రయాణించింది. నయన్ ఎక్కిన రైల్లో ఓ యువకుడు ఆమెతో వీడియో తీసుకునేందుకు అత్యుత్సాహం కనబరిచాడు. అప్పటికే కోపంగా ఉన్న నయన్.. ఆ యువకుడి ప్రవర్తనతో అసహనానికి లోనైంది. వీడియో ఆపకపోతే ఫోన్ పగలకొట్టేస్తా అంటూ మండిపడింది.





**13**

త్రివిక్రమ్-మహేష్‌బాబు కాంబో చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మళ్లీ వచ్చేశాను..

త్రిష నాయికగా నటిస్తున్న కొత్త సినిమా 'లియో'. విజయ్ హీరోగా నటిస్తున్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ జంట తెరపై కనిపించబోతున్నారు. ఈ సినిమా పట్ల ఎక్కువ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నదీ తార. అందుకే 'లియో'కు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను నెటిజన్లతో పంచుకుంటున్నది. కశ్మీర్ షెడ్యూల్ ముగించుకుని తాజాగా చెన్నైలో ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. ఓ స్టూడియోలో వేసిన సెట్‌లో షూటింగ్ చేస్తున్నారు. ఈ సెట్‌లో అడుగుపెట్టిన త్రిష తన లుక్ రివీల్ అవకుండా ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'మళ్లీ వచ్చేశాను..' అంటూ ఈ ఫొటోకు క్యాప్షన్ రాసింది. ఈ చిత్రానికి లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో సంజయ్ దత్, నివీన్ పౌలి, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి ప్రముఖ నటీనటులు భాగమవుతున్నారు. అక్టోబర్ 19న ఈ సినిమాను తెరపైకి తీసుకొచ్చేందుకు చిత్రబృంద ం సన్నాహాలు చేస్తున్నది.



## 'రెండు అడుగులు వెనక్కు వేసిందంటే పుష్ప వచ్చుండాడు'..

అల్లు అర్జున్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'హంట్ ఫర్ పుష్ప' పేరుతో వీడియోను విడుదల చేశారు. తిరుపతి జైలు నుంచి తప్పించుకున్న పుష్ప కోసం పోలీసుల వేట. అడవిలో బుల్లెట్ గాయాలతో పుష్ప దుస్తులు కనిపించడం. పుష్పకు మద్దతుగా ప్రజల నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారడం వంటి సంఘటనలతో వీడియో ఆసక్తిని రేకెత్తించింది. 'అడవిలో జంతువులు రెండు అడుగులు వెనక్కు వేసాయంటే పులి వచ్చింది అని అర్థం. అదే పులి రెండు అడుగులు వెనక్కు వేసిందంటే పుష్ప వచ్చుండాడు' అంటూ పుష్ప పలికే డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. 'పుష్ప' చిత్రంలో ఎర్రచందనం స్మగ్లర్స్ సిండికేట్ నాయకుడిగా ఎదిగిన పుష్ప..రెండో భాగంలో ప్రజల్ని ఆదుకునే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపించడం ఆసక్తిని పెంచుతున్నది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్
మే 28 వరకు జరగనుంది.



## ఆర్‌సీబీ జట్టులోకి పార్నెల్, విజయ్‌కుమార్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) గాయపడ్డ ప్లేయర్ల స్థానాలను భర్తీ చేస్తున్నది. ఇప్పటికే గాయాలతో సీజన్‌కు పూర్తిగా దూరమైన రెకీ టోప్లే, రజత్ పాటీదార్ స్థానాల్లో వెయిన్ పార్నెల్(దక్షిణాఫ్రికా), వైశాక్ విజయ్‌కుమార్‌ను జట్టుకు ఎంపిక చేసింది. తన కెరీర్‌లో 26 మ్యాచ్‌లాడిన లెఫ్టార్మ్ పేసర్ పార్నెల్‌ను ఆర్‌సీబీ రూ.75 లక్షలకు తీసుకోగా, దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న విజయ్‌కుమార్‌పై కనీస ధర రూ.20 లక్షలు వెచ్చించింది.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| గుజరాత్×కోల్‌కతా | హైదరాబాద్×పంజాబ్ |
| అహ్మదాబాద్-మ.3.30 | హైదరాబాద్-రా.7.30 |

## సన్‌రైజర్స్ రెండోసారీ
# బ్యాటింగే కొంపముంచింది



లక్నోతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చిత్తుగా ఓడింది. ఈ ఐపీఎల్‌లో టాస్ గెలిచిన కెప్టెన్లు అందరూ ముందుగా బౌలింగ్ ఎంచుకుంటుంటే.. సన్‌రైజర్స్ సారథి మాత్రం ముందుగా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఈ నిర్ణయమే బెడిసి కొట్టింది. ఒక్కరంటే ఒక్క బ్యాటర్ కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. దీంతో ఆ జట్టు మంచి స్కోరు చెయ్యలేకపోయింది. ఈ క్రమంలో కేవలం 121 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ స్వల్ప లక్ష్య ఛేదనలో లక్నో సూపర్ జెయింట్స్ కూడా తడబడింది. కానీ కేఎల్ రాహుల్ (35), కృనాల్ పాండ్యా (34) ఇద్దరూ రాణించడంతో వాళ్ల ఛేజ్ బాగా జరిగింది. ముఖ్యంగా కృనాల్ పాండ్యా ఈ మ్యాచ్‌లో అదరగొట్టాడు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్ రెండు విభాగాల్లో చెలరేగాడు. సన్‌రైజర్స్ ఓటమికి అతనే ప్రధాన కారణం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ క్రమంలోనే ఇలా ఓడిపోవడంపై సన్‌రైజర్స్ సారథి మార్క్రమ్ స్పందించాడు. పిచ్ కొంత డ్రైగా ఉండటంతో కొంచెం మంచి స్కోరు చేస్తే గెలిచే అవకాశం ఉంటుందని అనుకున్నానని మార్క్రమ్ చెప్పాడు. తాము చేసిన స్కోరు సరైనది కాదన్నాడు. 'ఆ స్కోరు సరిపోదు. కనీసం 150-160 చేసి ఉంటే కచ్చితంగా మేం కూడా గెలిచే అవకాశం ఉండేది. బ్యాటింగ్‌కు బాగా కలిసొచ్చే పిచ్ కాదని ముందే అర్థమైంది. కానీ ఆ మాత్రం స్కోరు చేస్తామని అనుకున్నా. అయితే ఈ మాత్రమైనా పోరాడినందుకు సంతోషంగానే ఉన్నా' అని మార్క్రమ్ చెప్పాడు. బౌలర్లు గట్టిగా పోరాడారని, లేదంటే లక్నో ఇంకా సులభంగా లక్ష్యాన్ని ఛేదించేదని అభిప్రాయపడ్డాడు. 'బౌలర్లు మంచి ఎఫర్ట్ పెట్టారు. చాలా కష్టపడ్డారు. అద్భుతంగా పోరాడారు. కానీ మళ్లీ ఆదివారం నుంచి మేం అంతా కొత్తగా ఆరంభిస్తాం' అని చెప్పాడు. ఇటీవల నెదర్లాండ్స్‌తో సౌతాఫ్రికా వన్డే సిరీస్ ఆడిన తర్వాత ఎయిడెన్ మార్క్రమ్ నేరుగా సన్‌రైజర్స్ క్యాంపులో చేరిన సంగతి తెలిసిందే.

చైతన్యరథం

# అసెంబ్లీ ఎన్నికలకు టిటిడిపి సర్వసన్నద్ధం



- పూర్వవైభవం దిశగా చంద్రబాబు ప్రణాళిక
- పార్టీ కార్యక్రమాలు ముమ్మరం చేసిన కాసాని
- ఇంటింటికీ టిడిపి, సభ్యత్వ నమోదు కు అనూహ్య స్పందన
- త్వరలోనే రాష్ట్ర, అనుబంధ కమిటీల పునర్వ్యవస్థీకరణ

తెలంగాణ లో ఎన్నికల వేడి రాజుకుంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ సర్వ సన్నద్ధం అయింది. 2019 ఎన్నికల ఫలితాలతో డీలా పడిన పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఇనుమడించిన ఉత్సాహంతో ముందుకురకసాగాయి. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలంగాణ లోనూ వ్యూహాన్ని అమలు చేయసాగారు. టిటిడిపి అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ నియమితులు అయిన నాటి నుంచి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కి వెన్నుదన్నుగా వున్న తెలంగాణ ప్రాంతం లో, రాష్ట్ర విభజన అనంతరం పరిస్థితులు తారుమారయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్ణాయకపాత్ర పోషించేందుకు టిడిపి సన్నద్ధం అయింది. దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. అదేసమయంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ రెండు కార్యక్రమాలకు తెలంగాణ లో అనూహ్య స్పందన లభిస్తోంది. వివిధ కారణాల వల్ల ఇతర పార్టీలకు వెళ్లిన నాయకులు తిరిగి టిడిపి గూటికి చేరుకుంటున్నారు. ప్రధానంగా అధికార టి ఆర్ ఎస్ పార్టీ నుంచి టిడిపి లో చేరే వారి సంఖ్య క్షేత్ర స్థాయిలో రోజురోజుకు అధికమవుతోంది. కొద్దిరోజుల క్రితం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజక వర్గాలకు, అసెంబ్లీ స్థానాలకు కో ఆర్డినేటర్ లను నియమించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం మరి కొద్ది రోజుల్లో పూర్తి కానున్నది. అనంతరం నాయకుల ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా నియోజకవర్గాలకు ఇంచార్జీ లను నియమించనున్నట్లు టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు.



తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడిగా నియమింపబడిన సందర్భంగా టిటిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి.తన పై నమ్మకంతో రెండవ సారి పదవీబాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపిన జై రాం చందర్

## టిడిపి బలోపేతానికి కృషి చేయాలి



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు , నాయకులు కృషి చేయాలని హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హుజూర్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం హుజూర్ నగర్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, పేదలకు సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి అంటే తెలుగుదేశం అనే విధంగా పని చేసిందన్నారు.

### ఘనంగా సన్మానం

నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమితులైన మండవ వెంకటేశ్వర్లు గౌడ్ గారిని నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు. పూలమాలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండవ వెంకటేశ్వర్లు గౌడ్ నాయకత్వంలో పార్టీ మరింతగా బలోపేతం కావాలని నాయకులు ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ కన్వీనర్ కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కేసరి నాగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశం మేరకు మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏ.కే గంగాధర్ రావు పిలుపు మేరకు మెదక్ నియోజకవర్గము లోని రామయంపేట మండలం లో అక్కన్న పేట గ్రామంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు ఇంటింటి తెలుగుదేశ కార్యక్రమం శనివారం నాడు డాక్టర్ సామల వెంకటప్రసాద్ కొడంగల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో బొంరాస్ పెట్ మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుద్యాల, వాల్యా నాయక్ తండా, సోమ్లా నాయక్ తండా, హంసాన్ పల్లి, చౌదర్పల్లి, కొత్తూరు, ఏనమిది తండా, వడి చర్ల, హంసాన్ పల్లి తండా లలో ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుద్యాల రాజు, రాములు, గుప్తా, మల్లేష్, వెంకటేష్, రామ్, శ్రీశైలం, చంద్రయ్య, రాములు, చరణ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





13.15.16 డివిజన్ ల్లలో ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.. కళ్యాడపు ఆగయ్య కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో పార్టీ డివిజన్ నాయకులు మేకల రాయమల్లు, మేకల రవికిరణ్, వేముల రాజేశం ఆధ్వర్యాన కరీంనగర్ నగరంలోని 13.వ, 15.వ, 16.వ డివిజన్‌లలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నియోజకవర్గ కో ఆర్డినెటర్ కళ్యాడపు ఆగయ్య తెలుగుదేశం పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం మూడు డివిజన్‌లలో ఇంటింటికి, గడప గడపకు తిరుగుతు తెలుగుదేశం పార్టీ కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికి అందచేయడం జరిగినది తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియచేయడం జరిగినది.




ఈరోజు మధిర టౌన్ లోని 15, 16 వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, సభ్యత్వాలను చేర్పిస్తూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మాట్లాడుతూ అధికార కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఒకరినొకరు నిందించుకుంటూ స్కాములు లీకులు నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని అన్నారు.